بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

30 మే 2024 క్రీ. శ. 30 హిజ్రత్ 1403 హి. శ.

21 జుల్ ఖాయిద 1445 హి.ఖ.

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9

సంచిక : 22

వార్షిక చందా 600/-రూ॥


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ

**అనువాదం:** మీలో విశ్వాసమును అవలంబించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారికి తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును.

**( అన్నూర్: 56)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**అల్లాహ్ తాలా కేవలం నిష్టాపరులు, విశ్వాసుల జీవితాల సంరక్షణ బాధ్యతనే వహిస్తాడు. హువ యతవల్ల స్సాలిహీన్ (ఆరాఫ్:197). ఎవరైతే అల్లాహ్ తాలా మార్గం నుండి దూరముగా వెళ్ళుతారో, జంతువు స్వభావాలను పోలి ఉంటారో, అలాంటి వారి జీవితాల సంరక్షణ బాధ్యతలను వహించడు.**

నన్ను గుర్తించి, స్వీకరించిన మన జమాఅత్ సభ్యుల ప్రధాన బాధ్యత ఏమిటనగా, వారు అల్లాహ్ తాలా యొక్క ఈ సంకేతాలను (పండిత్ లేఖ్రామ్ మరియు ఫాద్రి ఆథమ్‌ల సంకేతాలు, డాక్టర్ మార్టిన్ క్లార్క్ యొక్క వ్యాజ్యంలో నిరపరాధి అనే సంకేతం, సర్వధర్మ సమ్మేళన సంకేతం -సేకరుడు) మరిచి పోకుండా చూసుకోవాలి. వాటి వలన విశ్వాస పటిష్టత లభిస్తుంది. అందుకే మన జమాఅత్ సభ్యులు ఈ సంకేతాలను మర్చిపోకుండ గుర్తుంచుకోవాలి. ఎవరైతే ఈ సంకేతాలను చూశారో వారు చూడని వారికి తెలియజేయాలి. ఫలితముగా చెడుల నుండి కాపాడబడుతారు. అల్లాహ్ తాలాపై నూతనత్వపు విశ్వాసం పెరుగుతుంది. అంతేగాకా ఈ సంకేతాలను అత్యంత గొప్ప సంకేతాలుగా ప్రచారం చేస్తూ ఉండాలి. గుర్తుంచుకోండి!. దేవుని చిహ్నాలను, ఆధారాలను ఎవరైతే శ్రద్ధతో పరిశీలించరో వారు అంధులుగా పరిగణించబడుతారు. ఫలితముగా వారు సత్యాన్ని గుర్తించలేకపోతారు. వారి వినికిడి శక్తి లోపిస్తుంది. ఇలాంటి వారు జంతువులు, అంత కంటే అధములుగా పరిగణించ బడుతారు. ఇలాంటి వారి జీవితాలకు అల్లాహ్ తాలా ఎలాంటి పూచికత్తును ఇవ్వడు. అల్లాహ్ తాలా కేవలం నిష్టావరులు, విశ్వాసుల జీవితాల సంరక్షణ బాధ్యతనే వహిస్తాడు. **హువ యతవల్ల స్సాలిహీన్** (ఆరాఫ్:197). ఎవరైతే అల్లాహ్ తాలా మార్గం నుండి దూరముగా వెళ్ళుతారో, జంతువు స్వభావాలను పోలి ఉంటారో, అలాంటి వారి జీవితాల సంరక్షణ బాధ్యతలను వహించడు. ఈ విషయంలో నిజం చెప్పండి!. ఏ వ్యక్తి అయినా బలి ఇవ్వబడిన మేకల తలల వద్ద కూర్చొని ఏడుస్తుంటాడా?. మరి అలాంటప్పుడు ఎవరైతే మేకల కంటే దుర్లభమైన జీవితాలను జీవిస్తుంటారో వారి జీవితాలను గూర్చిన పట్టింపు ఎవరికి ఉంటుంది?.

జంతువుల జీవితాలను చూడండి. వాటిని వ్యవసాయ మరియు ఇతరాత్ర పనుల కోసం ఉపయోగించడం జరుగుతుంది. ఆ తరువాత వాటిని బలి ఇవ్వడం జరుగుతుంది. కావున ఏ వ్యక్తి అయితే అల్లాహ్ తాలాతో సంబంధమే లేనట్లుగా వ్యవహరిస్తాడో అలాంటి వ్యక్తి జీవితానికి ఎలాంటి పూచికత్తు ఉండదు. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా **ఖుల్ మా యఅబ ఉబికుం రబ్బి లౌలా దుఆఉకుం** (పుర్ఖాన్:78) అనగా ఒకవేళ మీరు అల్లాహ్‌ను పిలువనిచో మీ ప్రభువుకు మీ గురించి ఎలాంటి చింతనే ఉండదు అని పేర్కొన్నాడు.

గుర్తుంచుకోండి!. ఎవరైతే ప్రాపంచిక ప్రయోజనాల కోసం అల్లాహ్ తాలాను ఆరాధిస్తుంటారో లేదా అతనితో సంబంధమే లేనట్లుగా జీవిస్తుంటారో వారిని గూర్చి అల్లాహ్‌కు ఏ మాత్రం పట్టింపు ఉండదు. "**(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 513, ప్రచురణ 2018 ఖాదియాన్)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు:రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా చుట్టు ప్రదక్షణలు చేశారు. ఆ సమయంలో హుజూర్ (స) ఒంటెపై కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) హజరే అస్వద్ వద్దకు వచ్చిన ప్రతి సారి తమ చేతిలో ఉన్నటు వంటి ఒక వస్తువును దానివైపు చూపుతూ అల్లాహ్ అక్బర్ అని పలికేవారు.

హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు: నేను అనారోగ్యముగా ఉన్న విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియ జేయగా, ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేయమని హుజూర్ (స) అదేశించారు. అలా నేను ప్రదక్షణలు పూర్తి చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా ప్రక్కన నమాజ్ చదువుచున్నారు. హుజూర్ (స) **వత్తూరి వ కితాబిన్ మస్‌తూరిన్** పఠించారు.

**ప్రార్థనలలో సమన్యాయమును పాటింపజేయడం కోసమే ఇస్లాం ఇమామత్ కొరకు ఒక ప్రత్యేకమైన వంశాన్ని గాని లేదా ఒక ప్రత్యేకమైన జాతిని ఎంచుకోలేదు.**
**అది ప్రతి మానవున్ని దేవుని భక్తుడిగానే భావిస్తుంది. ప్రతి ఒక మానవునికి నమాజ్ చేయించు అధికారాన్ని కల్పిస్తుంది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అల్ హజ్ అధ్యాయపు 26వ సూక్తి **(ఇన్నల్లజీన కఫరూ వయ సుద్దూన అని స్సబీలిల్లాహి వల్ మస్‌జిదిల్ హరామిల్లజి జఅల్‌నాహు లిన్నాసి సవాఅల్ ఆకిఫు ఫీహి వల్ బాది వమన్ యురిద్ ఫీహిబిల్ హాదిన్ బి జుల్మిన్ నుజిఖ్‌హు మిన్ అజాబిన్ అలీమ్)** ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

ఇలా తెలిపారు. ఎవరైతే అల్లాహ్ యొక్క కాబా నుండి అనుబంధాన్ని తెంచు కుంటారో, దాని వద్దకు వెళ్ళుటకు ఆంటకాలను సృష్టిస్తుంటారో వారు ప్రపంచంలో సమన్యాయాన్ని స్థాపించలేక పోతుంటారు. పరలోకంలో కూడ శిక్షించ బడుతారు. **సవాఅల్ ఆకిఫూ వల్ బాది** లో బైతుల్లాహ్ నిర్మాణంలో ఇస్లాం ఏ సమన్యాయ స్ఫూర్తిని కల్గియున్నదో అట్టి స్ఫూర్తివైపు సూచించడం జరిగింది. అంతేగాకుండా ఈ మస్జిద్ కేవలం ఒక ప్రత్యేకమైన వ్యక్తికోసం కాకుండా మానవ జాతి మొత్తానికి ప్రయోజనం చేకూర్చడం కోసం నిర్మించబడిందని కూడ చెప్పడం జరిగింది. ఈ మస్జిద్ పేదవారు, ధనవంతులు, తూర్పు దిశవారు, పడమర దిశలవారు అని ఎలాంటి వ్యత్యాసాలను చూపించదు. ఈ మస్జిద్ ద్వారములు ప్రతి ఒక్కరికోసం తెరిచి ఉంచబడును. అల్లాహ్‌ను ఆరాధించడం కోసం ఆ మస్జిద్‌లో కూర్చొనే వారికోసం మరియు అడవులలో ఉండేవారి కోసం కూడ. చారిత్రత్మాక గ్రంథాలలో ఈ విధముగా గలదు. ఒకసారి ఒక క్రైస్తవ బృందం రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తో ధార్మిక అంశాలపై చర్చించుటకు వచ్చింది. ఆ బృందంలో గొప్ప గొప్ప ఫాద్రీలు కూడ ఉన్నారు. మస్జిద్‌లో చర్చ ప్రారంభమైనది. ఆ చర్చ చాలా ఎక్కువ సమయం వరకు కొనసాగింది. అది ఆదివారం రోజు అని అర్థమవుతుంది. ఆ రోజు క్రైస్తవుల కోసం ప్రత్యేకమైన ప్రార్థన రోజు. వారి ప్రార్థన సమయం కాగానే ఆ బృందంలోని ఒక ఫాద్రి ఇలా అన్నాడు. మా ప్రార్థనకు సమయమైనది. మీరు అనుమతించినచో మేము బయటికి వెళ్ళి మా ప్రార్థనను మేము చేసుకుంటాము. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "మీరు బయటికి వెళ్ళవలసిన అవసరం ఏమున్నది?. మా మస్జిద్ లోనే మీ ప్రార్థనలు చేసుకోండి. మా మస్జిద్ కూడ దేవున్ని ఆరాధించడం కోసమే నిర్మించబడింది" అని అన్నారు. కావున వారు మస్జిద్-ఏ-నబ్వీలోనే తమ సాంప్రదాయబద్ధముగాప్రార్థనలు చేసుకున్నారు. **(తఫ్సీర్ జామిఉల్ బయాన్ లి ఇబ్నే జరీర్ తిబ్రీ, భాగం3, పేజి100, ప్రచురణ మైమనహ్ మిసర్)** ఈ చారిత్రక ఘటనను ఇస్లాం దృష్టిలో మస్జిద్ ద్వారములు అన్ని మతాల, అన్ని ధర్మాల శ్రేష్ఠ మానవుల కోసం, వారు తమ తమ పద్ధతిలో ప్రార్థనలు చేసుకోవడానికి తెరిచి ఉంటాయని చెప్పడానికి గట్టి ఆధారంగా చెప్పవచ్చును.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలాలో నిండిఉన్నట్లుగా పరిపూర్ణతతో నిండియున్న ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దయా, అట్టి స్థితిలో కూడ ఆధికత్యను చాటుకున్నది. నిజానికి ఆ సమయంలో హుజూర్ (స) గాయపడ్డారు, ముఖము మొత్తం రక్తంతో నిండియున్నది. అయనా కూడ ఆ సమయంలో హుజూర్ (స) ఇలా దుఆ చేశారు. ఎప్పుడైతే ప్రజలు అల్లాహ్ ప్రవక్తపై దౌర్జన్యం చేస్తారో, దైవజనులపై దౌర్జన్యం చేస్తారో అప్పుడు అల్లాహ్ వారిపై తీవ్రమైన ఆగ్రహాన్ని చూపిస్తాడు. ఆ తరువాత "ఓ అల్లాహ్! వీరు తమ అజ్ఞానం మరియు మూర్ఖత్వం వలనే దౌర్జన్యానికి పాల్పడు చున్నారు. కావున వీరిని క్షమించుము. వీరి తప్పిదాల వలన నీవు వీరిని శిక్షించకుము" (అని వేడుకున్నారు). **అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ్వ అలా ఆలి ముహమ్మదిన్.** ఎంత గొప్ప దయా మరియు కరుణా స్వభావాలను ప్రదర్శించారో (చూడండి!).

ఎప్పుడైతే హుజూర్ (స)ను గుంతలో నుండి బయటికి తీశారో, ఎప్పుడైతే హుజూర్ (స)కు స్పృహ వచ్చిందో, అప్పుడు హుజూర్ (స) శత్రువులు తమను గాయపర్చినారని, తమ దంతాలు విరిగిపోయాయని, తమ ప్రియమైన బంధు మిత్రువులు అమరులైనారని ఆలోచించకుండా, హుజూర్ (స) స్పృహలోకి రావడంతోనే ఈ దుఆ చేశారు. **రబ్బిఘ్ఫిర్ లిఖౌమి ఫ ఇన్నహుం లా యఅలమూన్** అనగా ఓ మా అల్లాహ్! ఈ ప్రజలు నా స్థాయిని గుర్తించలేదు. అందుకే నీవు వారిని క్షమించుము. వారి పాపములను మన్నించుము.

ఆ రోజు మేము అనస్ బిన్ నజర్‌ను ఏ స్థితిలో చూశామనగా, వారి శరీరంపై 70కి పైగా గాయాలు ఉన్నాయి. వారి శరీరాన్ని ఎవరు కూడ గుర్తించలేక పోయారు. చివరికి వారి సోదరి గుర్తించింది. వారు కూడ వారి రజి వ్రేలు యొక్క చర్మం ద్వారా గుర్తించారు.

యుద్ధం ముగిసిన తరువాత యుద్ధ సంపదను సమీకరిస్తున్నారు. కాని శత్రువులు దీనిని దోపిడి అని అంటున్నారు." నిజానికి ఇది దోపిడి కాదు. శత్రువులను బలహీనపర్చు నట్టి ఒక విధానం.

ప్రస్తుత రోజులలో చేయునట్టి దుఆలలో యమన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. నేటి రోజులలో వారు చాలా కష్టాలలో ఉన్నారు. అదే విధముగా ముస్లిం సమాజం కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారిలో కూడ ఐక్యతను ఏర్పాటు చేయుగాకా!. వివేకాన్ని, విజ్ఞానాన్ని కూడ అనుగ్రహించుగాకా!. ప్రపంచ పరిస్థితుల కోసం కూడ దుఆలు చేయండి. చాలా వేగంగా యుద్ధం వైపు పరుగెడుతుంది. అల్లాహ్‌యే కాపాడుగాకా!.

నమాజ్‌ల తరువాత నేను రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటి జనాజ గౌ॥ హాఫిజ్ డాక్టర్ అబ్దుల్ హమీద్ మాంగా సాహెబ్ గారిది. వీరు సేరలేవన్‌కు చెందిన నాయబ్ అమీర్. వీరు జనవరి 13వ తేదిన కొద్దిపాటి అనారోగ్యం తరువాత 45 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ తాహిరా నజీర్ భేగం గారిది. వీరు చౌద్రీ రషీదొద్దీన్ ముర‌బ్బి గారి శ్రీమతి. వీరు తాహిర రషీదొద్దీన్ అనే పేరుతో పిలువ బడేవారు. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు.ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 26 జనవరి 2024 ( 26 సులహ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు యుద్ధంలో ఏర్పడిన గాయంకు చెందిన వివరణలో మరికొన్ని కథనాలు ఈ విధముగా గలవు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి కథనము మేరకు ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు. **ఇష్తద్దఘజబుల్లాహి అలా మన్ ఖతలహున్నబియ్యు ఫీ సబీలిల్లాహి ఇష్ తద్ద ఘజబుల్లాహిఅలా ఖౌమిన్ దమ్మో వజ్‌హ న్నబియ్యిల్లాహి** అనగా అల్లాహ్ తాలా యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ మార్గంలో ఎవరినైతే హతమార్చునో అతనిపై అల్లాహ్ అధిక ఆగ్రహాన్ని ప్రదర్శిస్తాడు. అదే విధముగా ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును గాయపర్చి రక్తప్రసవంనకు కారుకుడవుతాడో అతని జాతి ప్రజలపై కూడఅల్లాహ్ అధిక ఆగ్రహాన్ని ప్రదర్శిస్తాడు.

తిబ్రానికి చెందిన కథనములో ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడినప్పుడు ఈ విధముగా పలికారు. **ఇష్ తద్ద ఘజబుల్లాహి అలా ఖౌమిన్ కల్లమూ వజహ రసూలిల్లాహి** అనగా ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును గాయపర్చినారో వారి జాతిపై అల్లాహ్ తాలా అత్యంత భయంకరముగా ఆగ్రహిస్తాడు. మరల కొంత సమయం తరువాత ఇలా దుఆ చేశారు. **అల్లాహుమ్మ అఘ్ఫిర్‌లి ఖౌమి ఫ ఇన్నహుం లాయఅలమూన్** అనగా ఓ అల్లాహ్! నా జాతిని క్షమించుము, ఎందుకనగా వారు అజ్ఞానులు.

బుఖారి మరియు ముస్లింలకు చెందిన కథనాలలో కూడ ఈ విధముగానే ఉన్నది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే ఇలా దుఆతో కూడిన పదాలను పలికారు. **అల్లాహుమ్మ అఘ్ఫిర్ లిఖౌమి ఫ ఇన్నహుం లా యఅలమూన్** అనగా ఓ అల్లాహ్! నా జాతిని క్షమించుము, ఎందుకనగా వారు అజ్ఞానులు.
**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 6, పేజి 252-253, దారుస్సలాము రియాజ్)**

అల్లాహ్ తాలాలో నిండిఉన్నట్లుగా పరిపూర్ణతతో నిండియున్న ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దయా, అట్టి స్థితిలో కూడ ఆధికత్యను చాటుకున్నది. నిజానికి ఆ సమయంలో హుజూర్ (స) గాయపడ్డారు, ముఖము మొత్తం రక్తంతో నిండియున్నది. అయనా కూడ ఆ సమయంలో హుజూర్ (స) ఇలా దుఆ చేశారు. ఎప్పుడైతే ప్రజలు అల్లాహ్ ప్రవక్తపై దౌర్జన్యం చేస్తారో, దైవజనులపై దౌర్జన్యం చేస్తారో అప్పుడు అల్లాహ్ వారిపై తీవ్రమైన ఆగ్రహాన్ని చూపిస్తాడు. ఆ తరువాత "ఓ అల్లాహ్! వీరు తమ అజ్ఞానం మరియు మూర్ఖత్వం వలనే దౌర్జన్యానికి పాల్పడు చున్నారు. కావున వీరిని క్షమించుము. వీరి తప్పిదాల వలన నీవు వీరిని శిక్షించకుము" (అని వేడుకున్నారు). **అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ్వ అలా ఆలి ముహమ్మదిన్.** ఎంత గొప్ప దయా మరియు కరుణా స్వభావాలను ప్రదర్శించారో (చూడండి!).

సహి బుఖారిలో మరొక కథనము ఈ విధముగా గలదు. **ఖాల అబ్దుల్లాహి: క అన్ని అన్‌జురు ఇల న్నబియ్యి యహ్‌కీ నబియ్యాన్ మినల్ అమ్‌బియాఇ జరబహు**

**ఖౌమహూ ఫ అద్'మౌహూ వహువ యమ్'సహుద్దమ అన్ వజ్'హిహీ వయఖూలు: అల్లాహుమ్మ అఘ్ఫిర్ లిఖౌమి ఫ ఇన్నహుం లా యఅలమూన్.** అనగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్'వూద్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక విధముగా చెప్పదలచినచో నేను దైవ ప్రవక్తను ఇప్పుడు కూడ చూస్తున్నట్లుగా ఉన్నది. ప్రవక్తలలో ఒక ప్రవక్త పరిస్థితిని హుజూర్ (స) వివరిస్తున్నారు. ఆ ప్రవక్తను వారి జాతి ప్రజలు రక్తం కారునట్లుగా కొట్టారు. ఆ ప్రవక్త తమ ముఖము నుండి కారుచున్న రక్తాన్ని తుడుచు కుంటున్నారు. (ఆ ప్రవక్త) ఆపై పదే పదే ఇలా దుఆ చేయసాగారు. ఓ అల్లాహ్! నా జాతి ప్రజలను క్షమించుము, ఎందుకనగా వారికి ఏమియు తెలియదు.

ఈ ఘటనను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఎంతో వివరముగా ఇలా పేర్కొన్నారు. " పర్వత కనుమకు చేరుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి సహాయంతో తమ గాయాలను కడిగారు. హుజూర్ (స) చెంపలో గ్రుచ్చుక పోయినా తల కవచపు మేకులను అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ఎంతో కష్టముగా తమ దంతాలతో బయటికి తీశారు. ఈ ప్రయత్నంలో వారి రజి గారి రెండు దంతాలు కూడ విరిగిపోయాయి. ఆ సమయంలో హుజూర్ (స) గాయాల నుండి రక్తం కారసాగింది. హుజూర్ (స) ఆ రక్తాన్ని చూసి ఎంతో బాధతో ఇలా అన్నారు. **కైఫా యఫ్లహు ఖౌమున్ ఖజబూ వజ్'హ నబియ్యిహిం బిద్దమి వ హువ యద్'ఊహుం ఇలా రబ్బిహిం** అనగా తమ ప్రవక్త ముఖమును రక్తముతో నింపిన జాతి ఏ విధముగా రక్షించబడుతుంది?. నిజానికి వారు (ఆ ప్రవక్త) వారిని తమ ప్రభువు వైపు ఆహ్వానిస్తున్నారు" (ఇది నేరమా?). ఆ తరువాత హుజూర్ (స) కొంత సమయం వరకు మౌనంగా ఉన్నారు. ఆ తరువాత ఇలా దుఆ చేశారు. **అల్లాహుమ్మా అఘ్ఫిర్ లి ఖౌమి ఫ ఇన్నహుం లా యఅలమూన్** అనగా "ఓ మా అల్లాహ్! నీవు నా జాతి ప్రజలను క్షమించుము, ఎందుకనగా వారు తమ అజ్ఞానము మరియు మూర్ఖత్వం వలన ఈ తప్పు చేశారు." కథనములో ఈ విధముగా గలదు. ఆ సమయంలో ఖుర్ఆన్ కరీం యొక్క ఈ సూక్తి అవతరించింది. **లైసలక మినల్ అమ్రి షైయిఉన్** అనగా శిక్షించు, క్షమించు పని అల్లాహ్‌కు సంబంధించినది. ఈ వ్యవహారంలో నీకు ఎలాంటి సంబంధం లేదు. అల్లాహ్ ఎవరినైతే శిక్షించాలని నిశ్చయించుకొనునో అతనిని శిక్షించును, ఎవరినైతే క్షమించాలని భావించునో అతనిని క్షమించును. మరల ఇలా లిఖించబడింది. " ఫాతిమాతు జ్జుహ్ర రజియల్లాహు అన్'హా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి భయంకరమైన వార్తను విని మదీనా నుండి బయలుదేరినారు. వారు రజి కూడ కొద్ది సమయంలో ఉహద్ మైదానానికి చేరుకున్నారు. రావడంతోనే వారు రజి హుజూర్ (స) గాయాలను కడగడం ప్రారంభించారు. కాని ఏ విధముగా ప్రయత్నించినా కూడ రక్తం మాత్రం ఆగడం లేదు. చివరికి హజ్రత్ ఫాతిమాతు జ్జుహ్ర రజి గారు నేలపై పర్చుకునే చాప ముక్కను కాల్చి దాని బుడిదను హుజూర్ (స) గాయాలపై పోసి కట్టుగట్టారు. అప్పుడు రక్తం కారడం ఆగిపోయింది. ఇతర మహిళా అనుచరురాల్లు కూడ ఆ సమయంలో గాయపడిన అనుచరులందరికి సేవ చేసి పుణ్యమును సంపాదించు కున్నారు. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పేజి 497-498)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్'హు ఈ ఘటనను ఈ విధముగా పేర్కొన్నారు: " ఉహద్ యుద్ధంలో ఒక రాయి హుజూర్ (స) తల కవచానికి వచ్చి తగిలింది. ఆ కవచపు మేకు హుజూర్ (స) తలకు గ్రుచ్చుకున్నది. ఫలితముగా హుజూర్ (స) స్పృహ కోల్పోయారు. ఆపై హుజూర్ (స) చుట్టు పోరాడుతూ వీరమరణం పొందిన అనుచరుల పడివున్న మృతదేహాలపై పడిపోయారు. ఆ తరువాత మరి కొంత మంది అనుచరుల మృతదేహాలు కూడ హుజూర్ (స) గారి పవిత్రమైన శరీరంపై పడిపోయాయి. అందువలన ప్రజలు హుజూర్ (స) అమరులైనారు అని భావించారు. కాని ఎప్పుడైతే హుజూర్ (స)ను గుంతలో నుండి బయటికి తీశారో, ఎప్పుడైతే హుజూర్ (స)కు స్పృహ వచ్చిందో, అప్పుడు హుజూర్ (స) శత్రువులు తమను గాయపర్చినారని, తమ దంతాలు విరిగిపోయాయని, తమ ప్రియమైన బంధు మిత్రువులు అమరులైనారని ఆలోచించకుండా, హుజూర్ (స) స్పృహలోకి రావడంతోనే ఈ దుఆ చేశారు. **రబ్బిఘ్ఫిర్ లిఖౌమి ఫ ఇన్నహుం లా యఅలమూన్** అనగా ఓ మా అల్లాహ్! ఈ ప్రజలు నా స్థాయిని గుర్తించలేదు. అందుకే నీవు వారిని క్షమించుము. వారి పాపములను మన్నించుము." **(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పేజి 67-68, 2004)**

ఉహద్ యుద్ధంలో దేవదూతలు పాల్గొనడం మరియు యుద్ధం చేయడంను గూర్చి కూడ ప్రస్తావన గలదు.

సఅద్ బిన్ అబీ వకాస్ రజి ఇలా తెలిపారు. నేను ఉహద్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కుడి ఎడమ వైపు ఇద్దరు వ్యక్తులను చూశాను. వారు తెల్లటి దుస్తువులను ధరించిఉన్నారు. చాలా భీకరముగా యుద్ధం చేస్తున్నారు. నేను ఆ ఇద్దరు వ్యక్తులను ఆ రోజుకంటే ముందుగాని, తరువాత గాని మరల చూడలేదు. అనగా జిబ్రాయీల్ అలైహిస్సలాము మరియు మీకాయిల్ అలైహిస్సలాములు. ఈ కథనాన్ని బెహూఖి కూడ పొందుపర్చినాడు.

మరల ముజాహిద్ ఒక కథనాన్ని ఇలా పేర్కొన్నాడు. దేవదూతలు కేవలం బదర్ రోజున మాత్రమే యుద్ధంలో పాల్గొన్నారు. బెహూఖి ఈ విషయాన్ని ఇలా తెలిపారు. వారి (ముజాహిద్) అర్థమేమనగా ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అవిధేయతను చూపినందున, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను పాటించనందున ఈ యుద్ధంలో దేవదూతలు యుద్ధం చేయలేదు. ఇలా కనుమ వద్ద నియమించిన వారిని గూర్చి చెప్పడం జరిగింది. వాస్తవానికి వారు విధేయతను ప్రదర్శించినంత వరకు మరియు సహనంతో ఉన్నంత వరకు దేవదూతలు కూడ వారిని రక్షిస్తువచ్చారు. కాని ఎప్పుడైతే వారు అసహనాన్ని ప్రదర్శించారో అప్పుడు దేవదూతలు కూడ తమ రక్షణను వీడినారు. వాస్తవం దేవునికి తెలుసు.

ఈ ఘటనను గూర్చి ముహమ్మద్ బిన్ ఉమర్ తన షుయూఖ్ ( గురువు గారి)ని ఆధారం చేసుకొని అల్లాహ్ తాలా యొక్క ఆదేశాన్ని గూర్చి **బలా ఇన్ తస్'బిరూ వ తత్తఖూ** ఇలా పేర్కొన్నాడు. వారు సహనాన్ని ప్రదర్శించలేదు, పైగా పారిపోయారు, అందువలనే వారికి సహాయం చేయలేదు. వారు మరల మరొక కథనాన్ని ఇలా పేర్కొన్నారు. వారి షుయూఖ్ ఇలా తెలిపాడు. ముస్'అబ్ బిన్ ఉమైర్ రజి అమరుడైనప్పుడు ముస్'అబ్ ఉమైర్ రజి రూపురేఖలను పోలిక ఒక దేవదూత పతాకమును పట్టుకున్నాడు. ఆ రోజు దేవదూతలు వచ్చారు కాని, వారు యుద్ధం చేయలేదు.

హారిస్ బిన్ సిమ్మా రజి అట్టి పరిస్థితులను గూర్చి వివరిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. ఉహద్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక కనుమలో ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను గూర్చి నన్ను అడిగారు. అందుకు నేను హుజూర్ (స)తో " నేను వారిని పర్వతపు అంచున చూశాను" అని సమాధానం ఇచ్చాను. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు. నిశ్చయముగా దేవదూతలు వారితోకలిసి యుద్ధం చేస్తున్నారు. హారిస్ రజి మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నేను అబ్దుర్రహ్మాన్ రజి వైపు బయలుదేరినాను. నేను వారి రజి ముందు 7గురు అవిశ్వాసులు హత్యగావించి నేలపై పడి ఉండడాన్ని చూశాను. అప్పుడు నేను వారితో నీ కుడి చేయి విజయాన్ని సాధించింది అని అన్నాను. ఆపై వీరందరిని నీవే హతమార్చినావా? అని అడిగాను. అందుకు వారు రజి ఫలాన మరియు ఫలాన వ్యక్తులను మాత్రమే నేను హత్య చేశాను. మిగిలిన వారిని ఎవరు నాకు కూడ తెలియని వ్యక్తి హత్య చేశాడు. అప్పుడు నేను ఇలా అన్నాను. అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాతో సత్యమునే పలికారు. అనగా దేవదూతలు వారితో కలిసి యుద్ధం చేశారు.

ఇబ్నే సఅద్, అబ్దుల్లాహ్ బిన్ ఫజల్ బిన్ అబ్బాస్ రజిను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. ఉహద్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్'అబ్ బిన్ ఉమైర్ రజికు పతాకమును ఇచ్చారు. ముస్'అబ్ బిన్ ఉమైర్ రజి అమరులైనారు. ఆ సమయంలో ఆ పతాకమును ముస్'అబ్ బిన్ ఉమైర్ రజి రూపంలో ఉన్నటు వంటి ఒక దేవదూత పట్టుకున్నాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ ముస్'అబ్! ముందుకు వెళ్ళుము!. అందుకు ఆ దేవదూత హుజూర్ (స)ను ఉద్దేశిస్తూ ఇలా అన్నాడు. నేను ముస్'అబ్‌ను కాదు. అప్పుడు అతడు దేవదూత అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని గుర్తించారు. దేవదూతల ద్వారా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయం అందించడం జరిగింది.

ముహమ్మద్ బిన్ సాబిత్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున ఇలా అన్నారు. ఓ ముస్'అబ్! నీవు ముందుకు వెళ్ళుము. అప్పుడు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్

! సల్లల్లాహు అలైహి వసల్లం ముస్అబ్ అమరుడైనారు కదా!. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. నిజమే . కాని ఒక దేవదూత వారి ప్రాతినిధ్యంను వహిస్తున్నాడు. వారి రజి పనిని ఆ దేవదూతకు అప్పగించడం జరిగింది.

అల్లామా ఇబ్నే అసాకిర్ రహ్మ సఅద్ బిన్ అబీ వకాస్ రజిను ఆధారం చేసుకొని ఇలా పేర్కొన్నారు. వారు ఇలా తెలిపారు. ఉహద్ రోజున నేను నన్నుగా చూసుకున్నాను. నేను బాణాలు వేస్తున్నాను, ఆ బాణాలను తిరిగి నా వద్దకు ఒక తెల్లటి దుస్తువులను ధరించిన మరియు సుందరమైన వ్యక్తి తీసుకవచ్చేవాడు. నిజానికి నాకు అతడు ఎవరో తెలియదు. ఆ తరువాత నేను ఆ వ్యక్తి దేవదూత అని అర్థం చేసుకున్నాను.

ఉమైర్ బిన్ ఇస్హాఖ్ ఇలా పేర్కొన్నారు. ఉహద్ రోజున ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరముగా వెళ్ళిపోయారు. మరియు సఅద్ రజి హుజూర్ (స) ముందు బాణాలు వేస్తున్నారు. ఒక నవయువకుడు ఆ బాణాలను తీసుకొచ్చి వారికి ఇచ్చేవాడు. ఎప్పుడు బాణాలు వేసిన కూడ ఆ యువకుడు ఆ బాణాలను తీసుకవచ్చిఇచ్చేవాడు. హుజూర్ (స) ఇలా తెలిపారు. ఓ అబూ ఇస్హాఖ్! బాణాలు వేస్తు ఉండుము. యుద్ధం ముగిసిన తరువాత ఆ నవ యువకుడు ఎక్కడకూడ కనిపించలేదు. అంతేగాకా ఆ నవయువకుడిని మరెవ్వరు కూడ చూడలేదు.

అల్లామా బెహకీ రహ్మగారు అర్వాను ఆధారం చేసుకోని అల్లాహ్ తాలా యొక్క ఆదేశం **వలఖద్ సదఖకుముల్లాహు వ అదహు** (ఆలే ఇమ్రాన్: 153) ను గూర్చి ఈ విధముగా వివరించారు. అల్లాహ్ తాలా వారితో ఒకవేళ సహనం మరియు నిష్టాపరతతో ఉన్నట్లైయితో వారికి 5వేల మంది నిరంతర దేవదూతలతో సహాయంను అందిస్తానని వాగ్దానం చేశాడు. కావున అల్లాహ్ తాలా ఆ విధముగానే సహాయంను అందించాడు. కాని ఎప్పుడైతే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాన్ని ప్రక్కన పెట్టి, యుద్ధ వరసలను వదిలినారో, నిర్ధేశిత ప్రాంతంను ఎట్టి పరిస్థితులలోను విడిచి పెట్టి రాకుడదు అనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాన్ని విస్మరించి, యుద్ధ సంపదను సమకూర్చుకోవాలని వచ్చినారో అప్పుడే అల్లాహ్ తాలా దేవదూతల సహాయాన్ని ఎత్తివేశాడు. మరియు అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింప జేశాడు. **వలఖద్ సదఖకుముల్లాహు వఅదహు ఇజ్ తహుస్సూనహుం బి ఇజ్నిహీ** (ఆలే ఇమ్రాన్:153) అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా మీ విషయంలోతన వాగ్దానంను పూర్తి చేసి చూపాడు. ఎప్పుడైతే మీరు అతని ఆదేశానుసారం నడుచుకున్నారో అప్పటి వరకు అల్లాహ్ తాలా తన వాగ్దానంను నెరవేర్చుతూనే వచ్చాడు. వారికి విజయాన్ని ప్రసాదించాడు. కాని ఎప్పుడైతే వారు ఆదేశాన్ని పాటించకుండ వదిలి వేశారో అప్పుడు వారు సమస్యలలో చిక్కుకపోయారు.

**(సబీలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 205-206, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు కూడ ఒక జుమా ప్రసంగంలో ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు. "సహాబా రిజ్వానుల్లాహ్ అలైహిం ఇలా తెలిపారు. బదర్ యుద్ధంలో కనిపించిన దేవదూతలపై తలలపై నల్లటి తలపాగలు ఉన్నాయి. అంతేగాకా వారు ఒకే రకమైన వస్త్రాధరణను ధరించారు. అనుచరులు దేవదూతలను వివిధ స్థితులలో చూసినప్పుడు కూడ వారు అదే విధముగా నలుపు రంగు తలపాగలను ధరించి కనిపించారు. కాని ఎప్పుడైతే కథనాలను జమా చేశారో అప్పుడు అందరు ఆశ్చర్యపోయారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసవ్విమీనా అనే పదాన్ని విశ్లేషిస్తూ తెల్పినట్లుగానే , రాసిపెట్టనట్లుగానే జరిగింది. అదే విధముగా ఉహద్ యుద్ధంలో కూడ కనిపించినటు వంటి దేవదూతల తలలపై ఎరుపు రంగు తలపాగలు గుర్తుగా ధరించడం జరిగింది. **(అద్దారుల్ మన్సూర్ సూక్తి బలా ఇన్ తస్‌బిరూ వ తత్తఖూ.. ఆలే ఇమ్రాన్: 126)**

"ఎరుపు రంగులో కొంత బాధకు చెందిన సందేశం కూడ గలదు. ఎందుకనగా ఉహద్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గాయాల వలన ఎంతైతే బాధ కల్గినదో అలాంటి బాధ జీవితంలో మరెన్నడు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు రిజ్వానుల్లాహ్‌కు కలుగలేదు. ఒక బాధ తరువాత రెండవ బాధకు చెందిన వార్తలు వారికి చేరుకునేవి. ఆ బాధల వలన వారు కుప్పకూలిపోయిన స్థితికి చేరుకున్నారు. కావున ఈ యుద్ధంలో దేవదూతలు ఇలాంటి బాధలు, దు:ఖాలు మరియు రక్తపాతాలు ఉంటాయనే తెల్పు సంకేతముగానే ఎరుపు రంగును ధరించడం జరిగింది. " **(ఖుత్బాతే తాహిర్, సంపుటి 2, పుఇ 76, జుమా ప్రసంగం 11 ఫిబ్రవరి 1983)**

అనగా ఎరుపు రంగు.

అనుచరుల నిలకడ మరియు విరోచముగా పోరాడు ఘటనలు మరియు ఏ విధముగా వారు రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుటకు తమ ప్రాణాలను అర్పించారు అనే ఘటనలు కూడ మనకు అధికముగానే లభిస్తుంటాయి.

హజ్రత్ అనస్ బిన్ నజర్ అన్సారి రజి ను గూర్చి ఈ విధముగా పొందు పర్చడం జరిగింది. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. మా పిన్నాన్న హజ్రత్ అనస్ బిన్ నజర్ రజి బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. అందుకు వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు అన్యాయధులతో పోరాడిన మొదటి యుద్ధంలో నేను పాల్గొనలేదు. ఒకవేళ అల్లాహ్ తాలా అన్యారాధులతో జరిగే యుద్ధంలో పాల్గొను బాగ్యాన్ని నాకు కల్పించినచో నేను ఏమి చేస్తానో అల్లాహ్ తప్పకుండా చూస్తాడు. ఆ తరువాత ఉహద్ యుద్ధం జరిగింది. ఆ రోజు ముసల్మానులు మైదానంను వీడినారు. అప్పుడు వారు ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! వారు ఏదైతే తప్పు చేశారో అందుకు నేను క్షమాపణలు కోరుచున్నాను. వారి అర్థం వారి తోటి ముసల్మానులు. అనగా చెల్లాచెదురైన ముసల్మానులు. మరల ఇలా అన్నారు. వారు చేసిన దానికి నాకు ఎలాంటి సంబంధం లేదని నేను నీ సన్నిదిలో విన్నవించుకుంటున్నాను. అనగా అన్యారాధులు. ఆ తరువాత వారు ముందుకు వెళ్ళారు. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి వారికి ఎదురు పడ్డారు. వారు ఇలా వారితో ఇలా అన్నారు.ఓ సహద్ బిన్ ముఆజ్! స్వర్గం. మరల ఇలా తెలిపారు. నజర్ దేవుని ప్రమాణం!, నేను ఉహద్ నుండి అతని సువాసన రావడాన్ని ఆస్వాదిస్తున్నాను.

హజ్రత్ సఅద్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఆ తరువాత వారు పోరాడినట్లుగా నేను పోరాడలేక పోయాను. ఈ ఘటనను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు వివరిస్తున్నప్పుడు ఇలా తెలిపారు. వారు ఎంతటి విరోచితముగా, నిర్బయముగా పోరాడినారో ఆ విధముగా నేను పోరడలేక పోయాను.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. వారిపై 80కిపైగా ఖడ్గపు మరియు భర్ఛీ మరియు బాణాలతో కూడిన గాయాలను మేము చూశాము. వారు అమరులు కావడాన్ని మేము చూశాము. అన్యారాధులు వారి శరీర అవయవాలను కోసివేశారు. వారిని వారి సోదరి కాకుండా మరెవరు కూడ గుర్తుపట్టలేక పోయారు. వారి సోదరి కూడ వారి వ్రేలును చూసి గుర్తుపట్టారు.

హజ్రత్ అనస్ రజి మరల ఇలా తెలిపారు. మేము అర్థం చేసుకున్నదేమనగా లేదా బహుశా ఇలా తెల్పి ఉండవచ్చును మేము ఆలోచించినదేమనగా **మినల్ మూమినీన రిజాలున్ సదఖూ మా ఆహదుల్లాహ అలైహి** (అహ్‌జాబ్: 24) అనే సూక్తి వారి కోసం మరియు వారిలాంటి వారి కోసమే అవతరించింది. అట్టి విశ్వాసులలో కొందరు తమ అల్లాహ్‌తో చేసిన వాగ్దానాలను పూర్తి చేసి చూపిన వారు కూడ ఉన్నారు. **(సహి బుఖారిచ కితాబుల్ జిహాద్ వసిర్రూ, బాబ్ ఖౌలుల్లాహు తాలా మినల్ మూమినీన రిజాలున్ సదఖూ...... హదీస్ 2805)**

ఇబ్నే ఇస్హాఖ్ ఇలా తెలిపారు:అనస్ బిన్ మాలిక్ రజి గారి పిన్నాన్న

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

అనస్ బిన్ నజర్ రజి తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి మరియు ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వంటి ముహాజిర్ మరియు అన్సార్ అనుచరుల ముందు నుండి వెళ్ళారు. వీరందరు ఒకచోట కూర్చొని ఉన్నారు. అనస్ రజి వారితో మీరందరు ఇలా ఎందుకు కూర్చొని ఉన్నారు? అని అడిగారు. అందుకు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అని సమాధానం ఇచ్చారు. అనస్ రజి ఇలా అన్నారు. అలాగైనచో మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రాణాలతో ఉండి ఏమి సాధిస్తారు?. హుజూర్ (స) ఏ విధముగానైతే అమరులైనారో మీరు కూడ అదే విధముగా అమరులు కండి!. ఆ తరువాత వారు రజి అవిశ్వాసుల మధ్యకు వెళ్ళారు. వారితో ఎంతో వీరోచితముగా పోరాడి చివరికి అమరులైనారు. వారిని ఉద్దేశించే అనస్ బిన్ మాలిక్ అని పేరు పెట్టడం జరిగింది.

అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు. ఆ రోజు మేము అనస్ బిన్ నజర్‌ను ఏ స్థితిలో చూశామనగా, వారి శరీరంపై 70కి పైగా గాయాలు ఉన్నాయి. వారి శరీరాన్ని ఎవరు కూడ గుర్తించలేక పోయారు. చివరికి వారి సోదరి గుర్తించింది. వారు కూడ వారి రజి వ్రేలు యొక్క చర్మం ద్వారా గుర్తించారు. **(సీరతున్నబి (స) లి ఇబ్నే హిష్షామ్, పేజి 535, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్2001)**

ఈ ఘటనను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు. " ఆ సమయంలో చాలా భీకరముగా యుద్ధం జరుగుతున్నది. ముసల్మానుల కొరకు ఆ సమయం ఒక పెద్ద పరీక్షా మరియు క్లిష్ట సమయంగా ఉండెను. ... ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే వార్త విన్న తరువాత అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలు నిరాశకు గురైనారు. ఆయుధాలను ప్రక్కన పెట్టి మైదానంలోనే మరోచోట దిగులుతో కూర్చున్నారు. వారిలో హజ్రత్ ఉమర్ రజి కూడ ఉన్నారు. అలా ఈ అనుచరులందరు మైదానంలో ఒకచోట దిగులుగా కూర్చొని ఉన్న సమయంలోనే అటు వైపు నుండి అనస్ బిన్ నజర్ అన్సారి రజి గారు వచ్చారు. వారిని చూసి ఇలా అన్నారు. మీరందరు ఇక్కడ ఎందుకు కూర్చున్నారు?. అందుకు వారు " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు. ఇక మనం యుద్ధం చేసి ఏం ప్రయోజనం?" అని సమాధానంను ఇచ్చారు.

అందుకు అనస్ రజి " ఇదే యుద్ధం చేయవలసిన అసలైన సమయం. అప్పుడే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనట్లుగా మనం కూడ అమరులమయ్యే భాగ్యం మనకు లభిస్తుంది. నిజానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మనం జీవితానికి ఏమైన అర్థం ఉంటుందా?.

ఆ తరువాత వారి రజి ముందుకు సఅద్ బిన్ ముఆజ్ రజి వచ్చారు. వారిని ఉద్దేశిస్తూ అనస్ రజి ఇలా అన్నారు. "ఓ సఅద్! నాకు ఆ పర్వతం నుండి స్వర్గపు సువాసన వస్తున్నది. " ఆపై అనస్ రజి శత్రువుల మధ్యలోకి దూసుకెళ్ళారు. వీరోచితముగా పోరాడుతూ పోరాడుతూ వీరమరణం పొందారు. యుద్ధం తరువాత చూసినచో వారి శరీరంపై 80కి పైగా గాయాలైనాయి. ఆ మృతదేహం ఎవరిది? అని ఎవరు గుర్తించలేక పోయారు. చివరికి వారి సోదరివారి వ్రేలును చూసి గుర్తించింది. **(సీరత్ ఖాతముస్నబియ్యీన్ (స) , హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి . ఎం.ఏ పేజి 494-495)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కూడ ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు. " హజ్రత్ అనస్ రజి గారి పిన్నాన...... ఉహద్ యుద్ధం జరుగుతున్న తరుణంలో వారు యుద్ధంలో పాల్గొన్నారు. వారు రజి పూర్తి పరాక్రమశాలిని ప్రదర్శించారు. వీరోచితముగా పోరాడారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవిశ్వాసుల దాడుల నుండి కాపాడినారు. చివరికి విజయం లభించింది. విజయం లభించిన తరువాత ముసల్మానులు శత్రువులను బంధీలుగా బంధించారు. ఆ తరువాత యుద్ధ సంపదను సమీకరించడం ప్రారంభించారు. కాని దుష్ట శత్రువులు అట్టి చర్యను దోపిడి, దోచుకోవడం అని అంటున్నారు. "

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. " యుద్ధం ముగిసిన తరువాత యుద్ధ సంపదను సమీకరిస్తున్నారు. కాని శత్రువులు దీనిని దోపిడి అని అంటున్నారు." నిజానికి ఇది దోపిడి కాదు. శత్రువులను బలహీనపర్చు నట్టి ఒక విధానం. మొత్తానికి అనుచరులు ఇక మా కర్తవ్యమును మేము నెరవేర్చినాము అని భావించారు. వారికి ఆకలి వేసింది. వారి వద్ద కొన్ని ఖర్జూర ఫలములు మాత్రమే ఉన్నాయి. వారు విజయం లభించిన సంతోషంలో యుద్ధ మైదానమును వీడి కొంచం ప్రక్కకు వచ్చి అటు ఇటు నడుస్తున్నారు. ఖర్జూర ఫలములను తింటున్నారు. అలా నడుస్తూ నడుస్తూ మరొక ప్రక్కకు వచ్చారు. వారు అక్కడ చూడగా ఒక రాయిపై హజ్రత్ ఉమర్ రజి కూర్చొని ఏడుస్తూ కనిపించారు. వారిని చూసి వీరు ఆశ్చర్యపోయారు. ఈ రోజు చిరునవ్వులు చిందించే రోజు, ఆనందాలను పంచుకునే రోజు, శుభాకాంక్షలను తెల్పుకునే రోజు, ఇలాంటి శుభ సందర్భములో వీరు ఎందుకు ఏడుస్తున్నారు? అని ఆశ్చర్యపోయారు. కావున వారు హజ్రత్ ఉమర్ రజిను ఉద్దేశిస్తూ " ఓ వ్యక్తి! ఈ రోజు ఆనందించవలసిన రోజు. అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని అందించిన రోజు, అయినా కూడ మీరు ఈ రోజు ఏడుస్తూ కూర్చున్నారు ఎందుకు?." అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి విజయం లభించిన తరువాత ఏమి జరిగిందో బహుశా మీకు తెలిసి ఉండదు. అప్పుడు వారు రజి ఏమి జరిగింది? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. " శత్రు సైన్యం వెనకాల నుండి వచ్చింది. వారు మనపై రెండవసారి దాడి చేశారు. ఫలితముగా ఇస్లామీయ సైన్యం చెల్లాచెదురైనది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు. ". అప్పుడు ఆ అన్సారి అనుచరుడు మరల ఇలా అన్నారు. ఓ ఉమర్ ! అయినా ఇది ఏడిచే సమయం కాదు. ఆ సమయంలో ఒక ఖర్జూర పండు వారి చేతిలో ఉన్నది. వారు దానిని ఆ సమయంలోనే విసిరివేశారు. ఆపై ఇలా దానిని ఉద్దేశించి ఇలా అన్నారు. "అనగా ఖర్జూర పండును ఉద్దేశించి ఇలా అన్నారు. "నాకు మరియు నా దేవుని మధ్యలో" మొత్తానికి ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి లేదా ఖర్జూరమునైన ఉద్దేశించి ఆ విధముగా అనగా నాకు మరియు నా దేవునికి మధ్యలో అని మాట్లాడి ఉండవచ్చును. " కేవలం ఒక ఖర్జూరం కాకుండా మరేదియును లేదు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వైపు చూస్తూ ఇలా అన్నారు. ఉమర్ ! ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనచో మరి ఈ ప్రపంచంలో మనకు ఉన్నటు వంటి పని ఏమి ఉన్నది?. హుజూర్ (స) వెళ్ళినచోటుకే మనం కూడ వెళ్ళుదాం. ఇలా పలికిన తరువాత ఖడ్గాన్ని చేత పట్టుకున్నారు. వెలాది మంది ఉన్నటు వంటి శత్రుసైన్యంలోకి ఒంటరిగానే దూసుకవెళ్ళారు. ఆపై మెరుపు దాడి చేశారు. వేలాది మంది ముందు ఒక వ్యక్తి ఏమి చేయగలడు?. నలువైపుల నుండి వారిపై దాడులు చేశారు. చూస్తుండగానే వారు అమరులైనారు. యుద్ధం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మృతదేహాన్ని వెతికించారు. వారి శరీరం 70కి పైగా గాయాలతో పడి ఉన్నది. మరొక కథనములో వారి శరీరంను ఎవరు గుర్తించలేక పోయారు అని పేర్కొవడం జరిగింది. చివరికి ఒక వ్రేలును చూసి వారి రజి సోదరి లేదా వారికి చెందిన బంధువులు ఒకరు వారి రజిను గుర్తించారు. " **(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 23, పేజి442-443, జుమా ప్రసంగం. 9 అక్టోబర్ 1942).**

మరల మరొక చోట ఈ ఘటననే హుజూర్ రజి ఇలా పేర్కొన్నారు. " ఉహద్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే తప్పుడు వార్త వ్యాపించినప్పుడు వారు రజి అనగా హజ్రత్ అనస్ రజి గారి పిన్నాన్న " హజ్రత్ ఉమర్ రజిను ఒక మట్టిదిబ్బపై కూర్చొని, ఏడుస్తూ ఉండడాన్ని చూశారు. అప్పుడు కారణంను తెలుసుకోవడానికి వారు హజ్రత్ ఉమర్ రజిను ఉమర్ ! ఎందుకు ఏడుస్తున్నావు?, నిజానికి ముసల్మానులకు విజయం లభించింది కదా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైన విషయం నీకు తెలియదా? అని " సమాధానం ఇచ్చారు.

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

హజ్రత్ అనస్ రజి గారి పిన్నాన్న ఈ వార్త వింటున్నప్పుడు వారు ఖర్జూర పండ్లను తింటున్నారు. కేవలం ఒకే ఒక ఖర్జూర పండు చేతిలో ఉన్నది. దానిని వారు రజి విసిరి వేశారు. ఆపై ఇలా అన్నారు. నాకు మరియు నా దేవుని మధ్యలో ఇది గాకుండా మరేదైన అడ్డంకి ఉన్నదా?. అంతేగాకా తమలో ఉన్న అభిమాన స్థాయి వలన వారు హజ్రత్ ఉమర్‌ను చులకనగా చూశారు. ఆపై ఇలా అన్నారు. ఉమర్ ! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరలోకమునకు వెళ్ళిపోయారని తెలిసినా కూడ నీవు ఇక్కడ కూర్చొని ఎందుకు ఏడుస్తున్నావు?. హుజూర్ (స) చేరుకున్న ప్రాంతానికే మనం కూడ చేరుకుందాం!. ఆ తరువాత ఒక్కరే మూడు వేల మంది ఉన్నటు వంటి శత్రువు సైన్యంపై దాడి చేస్తూ దూసుకెళ్ళారు. శత్రువులు కూడ వారిని చూసి బహుశా వారిని పిచ్చివాడిగా భావించవచ్చును. వారు రజి విరోచితముగా పోరాడుతూ చివరికి అమరులైనారు. యుద్ధం తరువాత వారి మృత దేహాన్ని వెతికించగా వారి మృతదేహం 70 ముక్కలతో లభించింది. శరీరం ముక్కలు ముక్కలైనది. " **(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 23, పేజి 373, జుమా ప్రసంగం 4 సెప్టెంబర్ 1942).**

వారు రజి అమరులైన ఘటనను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి వివిధ చోట్ల ఎంతో వివరముగా పేర్కొన్నారు. కొన్ని చోట్ల చాలా ఎక్కువ వివరణాత్మకముగా, మరి కొన్ని చోట్ల తక్కువగా పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హుజూర్ రజి ఒక చోట ఇలా తెలిపారు. " ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. హజ్రత్ అనస్ బిన్ నజర్ రజి అన్సారి అనుచరులలో ఒకరు. వారు పొరపాటున బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. కాని ఎప్పుడైతే వారు బదర్ యుద్ధంలో పాల్గొన్న అనుచరులతో బదర్ యుద్ధ విశేషాలను విన్నారో అప్పుడు ఉద్రేకంతో నిలబడి అటు ఇటు అడుగులు వేస్తూ " ఇదేం అంత విషయం. నాకు అవకాశం లభించినప్పుడు ఒక విశ్వాసి ఎలాంటి త్యాగం చేయగలడో నేను చేసి చూపిస్తాను" అని అన్నారు. కావున ఉహద్ యుద్ధంలో వారు పాల్గొన్నారు. కాని ఎప్పుడైతే వెనుకనుండి ముసల్మానులపై దాడి చేయడం జరిగిందో, అప్పుడు ఆ దాడి వలన ముసల్మానులు నిలకడను కోల్పోయి యుద్ధ మైదానం నుండి కొంత దూరం వరకు నెట్టివేయబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా యుద్ధ మైదానంలో మిగిలిపోయారు. అవిశ్వాసులు విసిరిన రాళ్ళ వలన హుజూర్ (స) స్వయముగా గాయపడి, గాయపడిన ఇతర అనుచరుల మధ్యలో పడిపోయారు. అంతలోనే మరికొంత మంది కూడ గాయపడి హుజూర్ (స) పై పడిపోయారు. కొంత సమయం వరకు హుజూర్ (స) ఎవరికి కనిపించకుండ ఉన్నందున ప్రజలు హుజూర్ (స) అమరులైనారని భావించారు. ఈ క్రమంలోనే ఉహద్ యుద్ధ మైదానానికి సమీపంలో ఉన్నటు వంటి మదీనాకు కొందరు వేగంగా పరుగెత్తుకెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారని ప్రచారం చేశారు. ఈ వార్త యుద్ధ మైదానం నుండి కొంత దూరంలో ఉన్నటు వంటి ఇతర అనుచరులకు తమపై పిడుగు పడినట్లు అయ్యింది. వారిలో హజ్రత్ ఉమర్ రజి కూడ ఉన్నారు. వారు రజి ఒక రాయిపై కూర్చొని ఏడుస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధం కంటే ముందు భోజనం చేయని హజ్రత్ అనస్ బిన్ నజర్ రజి కొన్ని ఖర్జూర పండ్లను తినుటకు వెళ్ళి రెండు మూడు ఖర్జూర పండ్లను తింటూ హజ్రత్ ఉమర్ రజి ముందు నుండి వస్తున్నారు. ముసల్మానులు విజయం సాధించిన మరియు అవిశ్వాసులు ఓటమికి గురైన సమయంలో అనస్ రజి యుద్ధ మైదానం నుండి ఖర్జూర పండ్ల కోసం వచ్చారు. హజ్రత్ ఉమర్ రజి అవిశ్వాసులు ముసల్మానులపై వెనుక నుండి రెండవ సారి దాడి చేసిన సమయంలో మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడి ఇతర అనుచరుల మధ్యలో పడిపోయిన తరువాత బయటికి వచ్చారు. మరి కొందరు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలు హుజూర్ (స) అమరులైనారని భావించసాగారు. కావున ఈ భావనల వలన వారు రజి అక్కడ కూర్చొని ఏడుస్తున్నారు." అనగా ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి ఏడుస్తున్నారు. "హజ్రత్ అనస్ రజి మాత్రం తమకు విజయం లభించిందని ఆనందంతో ఉన్నారు. కావున ఉమర్ రజి ఏడుస్తూ ఉండడం అనస్ రజికు ఆశ్యర్యమును కల్గించింది. అందువలన అనస్ రజి ఆశ్యర్యముతో హజ్రత్ ఉమర్ రజిను ఇలా అడిగారు. ఓ ఉమర్! ఇది సంతోషించే సమయమా? లేక ఏడిచే సమయమా?. అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని ప్రసాదించాడు. కావున మనం ఆనందంతో ఉత్సావాలు జరుపుకోవాలి. హజ్రత్ ఉమర్ రజి తల ఎత్తి వారి వైపు చూశారు. ఆపై ఇలా అన్నారు. అనస్! బహుశా నీకు తెలియలేదు కావచ్చును. తరువాత యుద్ధ పరిస్థితులు తలక్రిందులైనాయి. శత్రువులు పర్వత కనుమలో నుండి వచ్చి ముసల్మానులపై వెనుక నుండి దాడి చేశారు. ఈ మెరుపు దాడిని తట్టుకోలేక ఇస్లామీయ సైన్యం చెల్లాచెదురైనది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు.

ఆ సమయంలో హజ్రత్ అనస్ రజి చేతిలో చివరి ఖర్జూర పండు ఉన్నది. వారు రజి ఖర్జూర పండును నేలకు వేసి కొట్టారు. ఆపై ఇలా అన్నారు. నాకు నా ప్రియతమ ప్రవక్త మధ్యలో ఈ ఒక్క ఖర్జూర పండు తప్ప అడ్డు ఏది ఉన్నది?.

ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వైపు చూశారు. ఇలా అన్నారు. నీవు చెబుతున్న విషయం ఒకవేళ నిజమే అయినప్పటికి ఇందులో రోదించవలసిన అవసరం ఏమున్నది. ఎటువైపు మన ప్రియతమ ప్రవక్త వెళ్ళారో అటువైపు వెళ్ళటకు మనం కూడ ఏర్పాట్లు చేసుకోవాలి అని పలికి ఖడ్గంను ఒరలోనుండి బయటికి తీసి శత్రువులపై దాడి చేయుటకు సైన్యంలోకి దూసుకెళ్ళారు.

ఒంటరి వ్యక్తి వందలాది మంది శత్రువు సైన్యాన్ని ఎలా ఎదురించగలడు?. కొద్ది సమయంలోనే ముక్కలు ముక్కలై శరీరం నేలపై పడిచెల్లాచెదురైయ్యింది. ఆ తరువాత మరల అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని ప్రసాదించినప్పుడు అనస్ బిన్ నజర్ ను అన్వేషించండి, వారు ఎక్కడ ఉన్నారు? చూడండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. ప్రజలు పూర్తిగా అన్వేషించారు. ఎవరికి కూడ వారి ఆనవాళ్ళు కూడ కనిపించలేదు. మరల హుజూర్ (స) వారిని అన్వేషించండి? అని ఆదేశించారు. అంతలోనే అనస్ బిన్ నజర్ రజి గారి సోదరి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే భయంకరమైన వార్తను విని తట్టుకోలేక పరుగెత్తుతూ మదీనా నుండి యుద్ధ మైదానంనకు చేరుకున్నది. చివరికి ఆమే ఒకచోట ఒక మృతదేహపు భాగాలను చూసింది. ఆయా మృతదేహపు బాగాలలో ఒక వ్రేలు ద్వారా వారిని గుర్తించి, ఇది తమ సోదరుడైన అనస్ రజి మృతదేహం అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. **(తఫ్సీరే కబీర్, సంపుటి 7, పుజ 585–586, ప్రచురణ 2004)**

(నోట్ తఫ్సీరే కబీర్‌లోని ఈ ఆధారంలో మాలిక్ బిన్ అనస్ రజి అని పేరును పొందుపరిచారు. నిజానికి అహదీస్ మరియు చారిత్రత్మాక గ్రంథాలలో వారి పేరు హజ్రత్ అనస్ బిన్ నజర్ రజి అని పేర్కొనడం జరిగింది. అందుకే ఇక్కడ వారి అసలు పేరుతో ఈ కథనాన్ని ప్రస్తావించడం జరిగింది.)

ఇది రసూలుల్లాహ్ (స) గారి అనుచరులకు రసూలుల్లాహ్(స) పట్ల ఉన్నటు వంటి ప్రేమ, అభిమానం. ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతున్నది. ఇన్షా అల్లాహ్ తాలా తదుపరి జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను.

ప్రస్తుత రోజులలో చేయునట్టి దుఆలలో యమన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. నేటి రోజులలో వారు చాలా కష్టాలలో ఉన్నారు. అదే విధముగా ముస్లిం సమాజం కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారిలో కూడ ఐక్యతను ఏర్పాటు చేయుగాకా!. వివేకాన్ని, విజ్ఞానాన్ని కూడ అనుగ్రహించుగాకా!. ప్రపంచ పరిస్థితుల కోసం కూడ దుఆలు చేయండి. చాలా వేగంగా యుద్ధం వైపు పరుగెడుతుంది. అల్లాహ్‌యే కాపాడుగాకా!.

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

నమాజ్‌ల తరువాత నేను రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను.

ప్రస్తావించబడుతున్న మొదటి జనాజ గౌ॥ హాఫిజ్ డాక్టర్ అబ్దుల్ హమీద్ మాంగా సాహెబ్ గారిది. వీరు సేరలేవన్‌కు చెందిన నాయబ్ అమీర్. వీరు జనవరి 13వ తేదిన కొద్దిపాటి అనారోగ్యం తరువాత 45 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. మృతుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్‌చేశారు.

సేరలేవన్‌కు చెందిన అమీర్ మూసా మేవా గారు ఇలా వ్రాసారు. డాక్టర్ మాంగా గారు సేరలేవన్‌లో అందరి కంటే ఎక్కువ వసియ్యత్ చందా చెల్లించేవారు. మరల ఇలా తెలిపారు. ఈ భవదీయుడు నూతన జల్సా ప్రాంగణం కోసం భూమిని కొనుగోలు చేయుటకు ఆర్థిక సహాయం చేయమని ప్రజలను కోరినప్పుడు డాక్టర్ గారు అందరి కంటే ఎక్కువగా ఆర్థిక సహాయంనకు వాగ్దానం చేశారు. పైగా తమ మరణానికి ముందే 10వేల అమెరికన్ డాలర్లను చందాగా చెల్లించారు. డాక్టర్ గారు నుస్రత్ జహాఁ స్కీంలో భాగంగా 5 సంవత్సరాల పాటు జీవితాన్ని అంకితం చేశారు. నైజీరియాలో వారి నియామకం జరిగింది. కాని వెళ్ళుటకు తగిన కార్యక్రమాలు జరుగుచుండగానే, ఇంకా కాగితాలు సిద్ధం కాకముందే ఆ మధ్య కాలంలో వారికి ఒక పాకిస్తాన్‌కు చెందిన డాక్టర్ వెళ్ళిపోయినందున ఫ్రీ టౌన్‌కు చెందిన ఆసుపత్రిలో సేవ చేయు భాగ్యము లభించింది. ఎంతో కృషితో వారు అక్కడి ఆసుపత్రిలో సేవలందించారు. ఆ మధ్య కాలంలో వారికి ఆసుపత్రి నుండి ఏ కొద్ది మొత్తం నగదు అందినా కూడ వారు దానిని కూడ డునేషన్‌గానే తిరిగి ఆసుపత్రికి చెల్లించారు. ఆసుపత్రిని సుందరీకరించడం మరియు చిన్న చిన్న మరమతులు చేయించడం కోసం ఖర్చు చేసేవారు. ఈ నగదు వారి ప్రాంతీయ కరేన్సీతో పోల్చి చూసినచో 2 లక్షల లేవన్‌లకు సమానం. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం ఉన్నది. వారి జీవితంలో అతి పెద్ద బాధకరమైన విషయం ఏదైన ఉన్నచో అది వర్తమాన ఖలీఫాను కలిసే అవకాశం రాకపోవడమే అని తెలిపారు. నన్ను కలుసుకోవడానికి కూడ రెండు సార్లు చాలా ప్రయత్నించారు. కాని వారికి విజా లభించలేదు. మెడికల్ సర్వీస్ చేస్తున్న సమయంలో అవసరమున్న పేదవారికి ఉచితముగా వైద్యం చేసేవారు. ఎంతో మంది అహ్మదీయ విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కాలేజ్ ఫీజులు చెల్లించలేని పరిస్థితులో ఉన్నందున డాక్టర్ గారే వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. పూర్తి విశ్వసనీయత గలవారు, కష్టపడేవారు, ఇతరులకు సహాయం చేసేవారు. వారి వివాహం ఇక్కడ మన వద్ద ఉన్నటు వంటి జూటోమీ కాలోన్ గారి చిన్న సోదరితో జరిగింది. వారికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుమార్తే సుమారు 4 సంవత్సరాల వయస్సులో కుమారుడు 2 సంవత్సరాల వయస్సులో ఉన్నారు.

ఆ ప్రాంత మురబ్బి సయీదుల్ హసన్ షా గారు ఈ విధముగా వ్రాసారు. అనేక విశిష్ట గుణాలు గలవారు. నాకు వారు వ్యక్తిగతం కూడ తెలుసు. మూసా మేవా గారు నూతన అమీర్‌గా ఎన్నికైన సమయంలో వారి కార్యవర్గ సభ్యులలో అత్యంత ప్రధానమైన వారు డాక్టర్ మాంగా గారు మాత్రమే. కెన్యాలో గైనకాలజిస్ట్‌లో ప్రత్యేకమైన పట్టాను పొంది సెరలేవన్‌కు వచ్చారు. వారిలో ఉన్నటు వంటి ప్రత్యేకత ఏమిటనగా, అవిశ్రాంతముగా సేవ చేస్తుంటారు. రాత్రింభవళ్ళు కృషి చేస్తుంటారు. ఈ క్రమంలో వారి భార్య పిల్లలు వారి కోసం ఎదురు చుస్తారు అనే విషయాన్ని మర్చిపోయేవారు. ఖుర్‌ఆన్ ను కంఠస్తం చేశారు. చాలా మధురమైన కంఠంతో ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారు. మరల వీరు ఇలా తెలిపారు. గత రమజాన్ మాసంలో హెడ్ క్వార్టర్‌లో తరావీహ్ నమాజ్‌ను డాక్టర్ గారు చదివించారు. ప్రజలు చాలా అనుభూతిని పొందారు. వినయం కూడ డాక్టర్ గారిలో ఉన్నటు వంటి మరొక ప్రత్యేక విశిష్టత. ఎల్లప్పుడు చిరునవ్వు చిందిస్తూ పలకరించేవారు. తమ అనారోగ్యమును, బాధను దాచి పెట్టుకునేవారు.

సఫీర్ అహ్మద్ గారు మురబ్బి. వారు ఇలా తెలిపారు. డాక్టర్ గారు చాలా విశిష్టతలు కల్గిన వ్యక్తి. ఆ ప్రాంతంలో వారు చాలా పేరు ప్రఖ్యాతలను గడించారు. అల్లాహ్ తాలా వారి హస్తాలలో స్వస్థతను కల్పించాడు. ప్రజలు వైద్యం కొరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు. శారీరక పరమైన వైద్యంతో పాటు వారికి ధార్మిక పరమైన వైద్యాన్నికూడ చేసేవారు. వారికి అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన బోధనలను గుర్చి తెలియపరిచేవారు. డాక్టర్ గారు నమాజ్‌లను సమయానుకూలంగా చదివేవారు మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. తహజ్జుద్ కూడ చదివేవారు. సమయం ప్రకారం చందాలను చెల్లించేవారు. జమాఅత్ పని కోసం తమ వ్యక్తి గత పనులను వదిలిపెట్టి జమాఅత్‌కు సేవలందించేవారు. జమాఅత్ పదవి దారులు మరియు మురబ్బీలను చాలా గౌరవించేవారు. జుమా నమాజ్ తప్పిపోనివ్వకుండా చదివేవారు. పనులన్నింటిని వదిలిపెట్టి పోర్ట్‌లోకో లోని మస్జిద్‌కు జుమా నమాజ్ చదువుటకు వచ్చేవారు.

అబ్దుల్ హయ్యి కరోమా గారు ద్వితియ నాయిబ్ అమీర్ గారు ఇలా వ్రాసారు: సేరలేవన్‌కు చెందిన ప్రాంతీయ భాష మేండేలో ఖుర్‌ఆన్ కరీంను అనువాదించు కమీటి సభ్యులలో డాక్టర్ మాంగా గారు ఒకరు. 5 పూటల నమాజ్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ చదివేవారు. మరల ఇలా తెలిపారు. సరిగ్గా చెప్పదలచినచో వీరు జీవిత సమర్పితులని చెప్పవచ్చును. ప్రభుత్వ బాధ్యతలను నెరవేర్చిన తరువాత వీరు నేరుగా జమాఅత్ ఆసుపత్రికి వెళ్ళేవారు. మఘిరిబ్ సమయం వరకు వీరు అక్కడే పని చేసేవారు. ఆ తరువాత మిషన్ హౌజ్‌కు వచ్చేవారు. రాత్రి చాలా సమయం వరకు జమాఅత్ పనులను చక్కబెట్టేవారు. ఆ తరువాత ఇంటికి వెళ్ళేవారు. వారికి చాలా వరకు నిజమైన కలలు వచ్చేవి. పైగా ఆ కలలు త్వరగా పూర్తి గావించబడేవి. మరల ఇలా తెలిపారు. వీరు వర్తమాన ఖలీఫా ఆదేశం మేరకు 10 సంవత్సరాల విద్యాబోధన ప్రణాళికను రూపొందించారు. తద్వారా భవిష్యత్తులో జమాఅత్‌కు సేవలందించుటకు అనేక మంది సిద్ధమవుతారని ఆకాంక్ష. మరల ఇలా తెలిపారు. ఈ భవదీయుడు నాయిబ్ అమీర్‌గా వారితో చాలా సత్సంబంధాలు ఉండేవి. జమాఅత్ పట్ల అభిమానం, అల్లాహ్ మరియు అతని దాసుల హక్కుల చెల్లింపు, ధానగుణం, ఆర్థిక త్యాగం వంటి ఎన్నో మంచి సుగుణాలు వారిలో గలవు.

అల్ మామి సీసేగారు ఇలా తెలిపారు. వీరు 1989లో జామిఅతుల్ ముభష్షిరీన్ సేరలేవన్‌లో ప్రవేశం పొందారు. 1991లో విద్యాభ్యాసంను పూర్తి చేశారు. చాలా మంచి మార్కులను సాధించారు. ఎల్లప్పుడు అత్యుత్తమ మార్కులను తెచ్చుకునేవారు. ఎక్కడైతే వీరిని ప్రప్రథముగా నియమించారో ఆ ప్రాంతంలోనే వీరు ఖుర్‌ఆన్ కరీంను కంఠస్థం చేయడం ప్రారంభించారు. స్వయముగా తానుగా ఖుర్‌ఆన్‌కరీంను కంఠస్థం చేశారు. ఆ తరువాత సివిల్ వార్ జరిగింది. సేరలేవన్‌లో సేవలందిస్తున్న పాకిస్తాన్‌కు చెందిన ముబల్లిఘ్‌లు తిరిగి పాకిస్తాన్‌కు వెళ్ళవలసి వచ్చింది. ఆ సమయంలో డాక్టర్ గారు ఫ్రీ టౌన్‌కు వచ్చారు. మిష్నరీగా సేవలందించారు. పైగా ఆ సమయంలో వీరు తాత్కాలిక అమీర్‌గా కూడ సేవలందించు భాగ్యాన్ని పొందారు. ఇక్కడి కేంద్రం నుండి సేరలేవన్‌కు కొంత సామాగ్రిని పంపించడం జరిగింది. తిరుగుబాటు దారులకు ఈ విషయం తెలియడంతో వారు మన మిషన్ హౌజ్‌పై దాడి చేశారు. మొత్తానికి వీరు పైకప్పు ప్రాంతంలోకి వెళ్ళి దాక్కున్నారు. కాని వీరిలో ఒకరు ఆ తిరుగుబాటు దారుల చేతికి దొరికారు. వారు అతని తలపై తుపాకి పెట్టి స్టోర్ తాళం చెవులు ఇవ్వండి లేనిచో మేము నిన్ను చంపివేస్తాము అని బెదిరించారు. వారు ఈ భయంకరమైన పరిస్థితిని చూసినప్పుడు నిజంగా ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నారని భావించిన డాక్టర్ గారు తమ వద్ద తాళం చెవులు ఉన్నందున వారే క్రిందికి దిగి వచ్చారు. తిరుగుబాటు దారులకు తాళం చెవులను ఇచ్చారు. మొత్తానికి వారు స్టోర్ రూంలో నుండి కొంత సామాగ్రిని తీసుకొని మిగిలిన సామాగ్రిని వదిలిపెట్టి వెళ్ళిపోయారు.

ఖాలిద్ మహ్మూద్ గారు ఈ విధముగా వ్రాసారు. డాక్టర్ గారు ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గియున్నారు. స్వచ్ఛతతో కూడిన సంబంధాలను కల్గియున్నారు. స్వచ్ఛమైన వ్యక్తిత్వం గలవారు. అందరిని చాలా గౌరవించేవారు. జమాఅత్ యొక్క అభివృద్ధి పట్ల ఉత్సాహంను కల్గియుండేవారు. చిన్నవారైనను, పెద్దవారైనను అందరిని మర్యాదగా పలకరించేవారు. జమాఅత్ అభివృద్ధి కోసం ఎలాంటి సలహ ఇచ్చిన కూడ వెంటనే అంగీకరించేవారు. ఎల్లవేళల జమాఅత్ అభివృద్ధి కోసం కృషి చేసే ఇలాంటి స్వచ్ఛమైన మనుషులు ఎల్లప్పుడు జమాఅత్‌లో ఉండాలని కోరుకునేవారు. మరల ఇలా తెలిపేవారు. మంచిని మంచిగా, చెడును చెడుగా ఖచ్చితముగా చెప్పగలిగే వ్యక్తులు చాలా తక్కువ మంది ఉంటారని అనేవారు. డాక్టర్ గారు నిర్భయంగల ధైర్యవంతులు. ఎంతో అందముగా విషయాన్ని విడమర్చి చేప్పేవారు. మృదు స్వభావంతో ప్రతి ఒక్కరితో మాట్లాడేవారు. పనులన్నింటిని వదిలి వేసి నమాజ్‌ను చదివేవారు. ఎవరైన కోపంగా మాట్లాడినా కూడ చాలా మృదువుగా సమాధానం ఇచ్చేవారు. పైగా అహ్మదీయులు ఇంత కోపంగా మాట్లాడ కూడదని నచ్చజెప్పేవారు.

యు.కేకు చెందిన లజ్నా ఇమాఉల్లాహ్ వారు సేరలేవన్‌లో ఒక మెటర్నిటి

ఆసుపత్రిని నిర్మిస్తున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా పెద్ద ప్రాజెక్ట్ ఇది. మాజి సదర్ లజ్నా డాక్టర్ ఫరిహా గారు ఆసుపత్రిని పరిశీలించడానికి వెళ్ళారు. వారు ఇలా తెలిపారు. నేను వారిని చూశాను. మానవ జాతికి ఎంతో ప్రయోజన కరమైన వ్యక్తులు వారు. లజ్నా వారు మెటర్నిటి ఆసుపత్రిని చూడడానికి వెళ్ళినప్పుడు డాక్టర్ గారిని కలిసారు. లజ్నా ఆసుపత్రి విషయంలో చాలా విలువైన సలహాలు సూచనలను ఇచ్చారు. ఆ తరువాత తమ ప్రభుత్వ ఆసుపత్రికి పర్యటన కోసం తీసుకెళ్ళారు. వారి సేవలు మరియు మానవత దృక్పథంను చూసి నేను చాలా ప్రభావితురాలిని అయ్యాను. ఎన్నో అసౌకర్యాల మధ్య కూడ అనేక మంది అనారోగ్యులు వారి వద్దకు వచ్చేవారు. కాని వీరి ముఖములో చిరునవ్వు మరియు సానుభూతి కాకుండా మరేమి కనిపించేవి కావు. చిత్రమైన శ్రద్ధను కనబర్చేవారు. తమ పేద దేశపు పేద ప్రజలకు సహాయంను అందించాలి. మొత్తానికి లజ్నా ఆలోచన ప్రకారం వారి మెటర్నిటి ఆసుపత్రి పూర్తి అయిన తరువాత డాక్టర్ గారిని తమ ఆసుపత్రికి ఆహ్వానించాలని భావించారు. కాని అల్లాహ్ తాలా తన పనులను తాను చేసుకుంటు ఉంటాడు.

వారి శ్రీమతి ఖాదియాత ఇలా తెలిపారు. నా భర్త చాలా పుణ్యాత్ముడు. స్వచ్ఛమైన, అంకిత భావం గల అహ్మదీయుడు. ఎల్లప్పుడు జమాఅత్ పనులకు తమ వ్యక్తి గత పనులపై ప్రాధాన్యతనిచ్చేవారు. వైద్యం కోసం సెనిగాల్ వెళ్ళారు. సెనిగాల్ వెళ్ళడానికి ముందు వారు నాతో ఇలా అన్నారు. మన విశ్వాసం మరియు మన నమ్మకం అన్ని అల్లాహ్‌యే. అతనిపైనే అన్ని ఆధారపడి ఉన్నాయి. అందుకే ఏమి జరిగినా కూడ నీవు ఆందోళన చెందవద్దు. మరల ఇలా తెలిపారు. తమ రోగులకు మరియు అహ్మదీయులకు ఉచితముగా వైద్యం చేసేవారు. వారి పట్ల శ్రద్ధ చూపేవారు. మరల ఇలా తెలిపారు. నా భర్త చనిపోయిన తరువాతనే నాకు వారిలో ఉన్నటు వంటి అనేక ప్రత్యేకమైన సుగుణాలను గూర్చి తెలిసింది. ప్రజలు చెప్పారు. మరల ఇలా తెలిపారు. వారు క్రమం తప్పకుండా 5 పూటల నమాజ్ సల్పేవారని, తహజ్జుద్‌ను విడిచి పెట్టకుండ చదివేవారని, క్రమం తప్పకుండా తమ వసియ్యత్ చందాను వచ్చిన ఆధాయం ప్రకారం చెల్లించేవారని నేను సాక్ష్యమిస్తున్నాను. ప్రతి సంవత్సరం రమజాన్ మాసంలో ఖుర్ఆన్ కరీంను ఒక్కసారైన పూర్తిగా పారాయణం చేసేవారు. నన్నుకూడ ఒక్కసారైన పూర్తిగా పారాయణం చేయమని సూచించేవారు. చాలా మంచి భర్తగా, మంచి తండ్రిగా, మమ్ములను ఎల్లప్పుడు ఆనందంగా ఉంచేవారు. అల్లాహ్ తాలా మృతున్ని మన్నించుగాకా!, కరుణించుగాకా!, వారి స్థాయి మరియు అంతస్థులను పెంచుగాకా!. వారి భార్య, పిల్లలకు రక్షించుగాకా!, సహకారంను అందించుగాకా!.

ప్రస్తావించబడుతున్న రెండవ జనాజ గౌ॥ తాహిరా నజీర్ భేగం గారిది. వీరు చౌద్రీ రషీదొద్దీన్ మురబ్బి గారి శ్రీమతి. వీరు తాహిర రషీదొద్దీన్ అనే పేరుతో పిలువ బడేవారు. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాత గారైన హజ్రత్ చౌద్రీ గులాం హుస్సేన్ సాహెబ్ రజి గారి ద్వారా చేరుకున్నది. అదే విధముగా వారి తాత గారు (అమ్మ తండ్రి) హజ్రత్ చౌద్రి గులాం హైదర్ సాహెబ్ ధారేవాల్ రజి కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో ఒకరు. నేను ముందుగా తెల్పినట్లుగా మృతురాలు చౌద్రీ రషీదొద్దీన్ గారి శ్రీమతి. వారి నిఖా 1958లో మౌలాన జలాలొద్దీన్ సాహెబ్ శంష్ రజి గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి సమక్షంలో చదివించారు. ఆ తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి దుఆ చేయించారు.

ఈమే తమ ఒక కలను గూర్చి అప్పుడప్పుడు ప్రస్తావించుచుండేవారు. ఇలా తెలిపారు. 1980నాటి మజ్లిస్ ముషావరత్ (సలహాల సమావేశ కార్యక్రమం)లో పాల్గొనుటకు నాకు టికెట్‌ను అందించారు. ప్రతినిధిగా వెళ్ళాను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు కూడ ముషావరత్‌లో పాల్గొన్నారు. ఆ సమావేశంలో వయస్సు రీత్య ఎవరు సహాబాలుగా (అనుచరులుగా) పరిగణించబడుతారు, ఎవరు పరిగణించబడరు అని సహాబాలపై చర్చ జరుగుతుంది. మరల ఇలా తెలిపారు. ఆ సమయంలో నేను ఒక కలను చూశాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని సందర్శించాను. హుజూర్ పుర్‌నూర్ (అ) మా ఇంట్లో కుడిప్రక్కన పడుకొని ఉన్నారు. నేను తల వైపు వెళ్ళి నిలబడుతాను. హుజూర్ అలైహిస్సలాం ఎంతో ప్రేమగా నా వైపు చూశారు. ఏ విధముగా వచ్చావు? అని అడిగారు. అందుకు నేను హుజూర్ (అ) నేను మీ శరీరంను ఒత్తుటకు వచ్చాను అని సమాధానం ఇచ్చాను. అందుకు హుజూర్ (అ) తమ కుడి చేతిని నాకు ఇచ్చారు. నేను చాలా సమయం వరకు చేతిని ఒత్తినాను. ఆ తరువాత హుజూర్ (అ) మఘ్‌రిబ్ నమాజ్ కొరకు ప్రాంగణంలోకి వెళ్ళారు. నేను కూడ బయటి ఉన్నటు వంటి ప్రాంగణంలోకి వెళ్ళి చూశాను. అక్కడ చాలా మంది వేచి ఉన్నారు. హుజూర్ (అ)ను చూడడానికి ప్రజలు కిటికీలు, వెంటి లెటర్లపైకి ఎక్కి కూర్చున్నారు. అప్పుడు నేను వారిని హుజూర్ (అ) మా ఇంట్లో ఉన్నారని మీకు ఎలా తెలిసింది? అని అడిగాను. అందుకు వారు మాములుగానే తెలిసింది. మీ ఇంటికి వచ్చిన తరువాత మాకు తెలియకుండ ఉంటుందా? అని అన్నారు. మరల ఇలా తెలపారు. చెక్ 37 ఒక సోదరి ఉన్నది. ఆమే రొట్టెలను చేస్తున్నది. ఆమేకు నేను నీవు రొట్టెలు చేయడం ఆపివేయుము, హుజూర్ (అ) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన ఇంటికి వచ్చారు. వచ్చి హుజూర్ (అ)ను చూడుము అని కేకలు వేశాను. ఆ తరువాత మరల నేను ఇలా అన్నాను. షూరలో ఇలా అన్నారు. హుజూర్ (అ)ను చూసిన వారు అనుచరులలో (సహాబలలో) పరిగణించబడుతారు. మా ఇంట్లో హుజూర్ (అ) రెండు పగలు మరియు ఒక రాత్రి బస చేశారు. నేను అనుచరురాల్లలో (సహాబలలో) పరిగణించబడుతాను. అల్లాహ్ తాలాకు అసంఖ్యాకమైన కృతజ్ఞతలను నేను ఏ విధముగా తెలుపగలను అని అనేవారు.

వారి కుమారుడు డాక్టర్ అలీమొద్దీన్ గారు ప్రస్తుతం ఐర్లాండ్‌కు జాతీయ స్థాయి అధ్యక్షులుగా కొనసాగుచున్నారు. ప్రస్తుతం యు.కే ఉన్నారు. వీరు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా మా తల్లి గారికి అనేక విశిష్ట సుగుణాలను అనుగ్రహించాడు. వాటిలో విశిష్టమైనది అల్లాహ్ తాలాతో గల అనుబంధం. అల్లాహ్ తాలాతో వ్యక్తిగత ప్రేమాభిమానం, అల్లాహ్ తాలా అనుగ్రహించిన దుఆల ఆమోద లక్షణం ప్రత్యేకమైనవి. మరొక విధముగా చెప్పదలచినచో దైవదృశ్యాలను, సత్య స్వప్నాలను చూసేవారు. ఖిలాఫతే అహ్మదియ్యత్ పట్ల ప్రత్యేకమైన ప్రేమాభిమానాలు ఉన్నాయి. ఈ ప్రేమాభిమానాలు జీవితం మొత్తం కనిపించేవి. ఆ ప్రేమాభిమానపు గుణంను తమ పిల్లలలో కూడ ఇమిడింప జేయుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించింది. మరల ఇలా తెలిపారు. బాల్యంలో మా ఇంట్లో ఏయే ఏయే జమాఅత్ యొక్క మహోన్నతులను గూర్చి ప్రస్తావించారో, వారికి ప్రాపంచిక పరంగా ఎలాంటి ప్రత్యేకమైన గుర్తింపు లేకుండెను. కాని వారు ఖలీఫాలుగా ఎన్నుకోబడ్డారు అని మా తల్లిగారు మాకు తెలియజేశారు. అదే విధముగా మహోన్నతురాలైన మహిళల పేర్లుకూడ మా చెవిలో బాల్యం నుండే వినిపించేవి. ఆయా మహోన్నతులందరిని మా తల్లి గారు దుఆలు చేయమని విన్నవించుకునేవారు. స్వయముగా దుఆలు ఆమోదించబడుతున్నాయని ఇతరులకు దుఆలు చేయమని చెప్పకుండా ఉండేవారు కాదు. స్వయముగా వారి ఇంటికి వెళ్ళి దుఆలు చేయమని చెప్పి వచ్చేవారు.

మరల ఇలా తెలిపారు. ఇదియే గాకుండా మా తల్లిగారిలో ఉన్నటు వంటి మరొక ప్రత్యేకమైన విశిష్ట గుణం ఏమిటనగా వారికి జమాఅత్ పట్ల తీవ్రమైన పౌరుషం ఉండేది. ఒకసారి మా ఇంట్లో మా దూరపు బంధువులలో ఒకరు మా తల్లి గారి ముందు జమాఅత్‌ను గూర్చి ఏదేదో మాట్లాడసాగాడు. సాధారణముగా ప్రజలు వారు చెబుతున్న మాటలు వింటారు మౌనంగా ఉంటారు. కాని మా తల్లి గారు వెంటనే కోపంతో వారిని మందలించింది. ముందుగా వారి మాటలను అడ్డుకున్నది. ఆ తరువాత వాస్తవాన్ని తెలియజేసింది. బంధువులతో పోరాడుటకు సిద్ధముగానైన ఉంటుంది కాని జమాఅత్‌ను గూర్చి ఒక్క మాట కూడ అననివ్వదు అని మా తల్లిగారి మా కుటుంబం మొత్తంలో పేరుగాచింది.

వారి భర్త చౌద్రీ రషీదొద్దీన్ గారు జీవిత సమర్పితులు. మురబ్బిగారు. రెండుసార్లు ప్రచారం నిమిత్తం ఆఫ్రికాకు వెళ్ళారు. వీరు మాత్రం పాకిస్తాన్‌లోనే ఉన్నారు. తమ పిల్లలకు పూర్తి స్థాయిలో క్రమశిక్షణ ఇచ్చుటవైపు ప్రత్యేక శ్రద్ధను చూపించారు. మరల ఇలా తెలిపారు. మాకు గుర్తున్న విషయమేమనగా, బాలురమైన మేము, ఎవరితో స్నేహం చేస్తున్నాము? వారు ఎలాంటి వారు? అనే విషయాలు కూడ మా తల్లిగారికి తెలిసేవి. అంతేగాకా ఎల్లప్పుడు మాకు మన వీధిలోని మంచి స్వభావం ఉన్నవారితో, చదువుకునే పిల్లలతో, స్నేహం చేయాలని, అంతేగాని పనిపాటు లేనివారితో, జమాఅత్‌కు చెందనివారితో స్నేహం చేయకూడదని సలహాలు ఇస్తుండేవారు. మరల ఇలా తెలిపారు. నేను మా తల్లి విషయంలో ఒక అంశాన్ని గమనించాను. అదేమనగా, వారు ఎక్కువగా అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని కల్గియున్నవారితోనే స్నేహం చేసేవారు. పైగా స్వయముగా వారే ఇలా తెలిపారు.

ప్రపంచీకుల సమావేశాలలో నాకు ఎలాంటి ఆసక్తి కలుగదు. కేవలం సాధారణముగా ఉండేవారు, మరియు ధార్మికత పట్ల ఆసక్తి కల్గినవారితో సమయం గడపడంలోనే ఎక్కువ ఆనందం కల్గుతుందని చెప్పేవారు.

వారి కుమార్తే జుబ్దా గారు, ముగ్గురు కుమార్తేలు ఆబిద, తయ్యిబ, జుబ్దాలు ఇలా తెలిపారు. మాకు తెలివి తేటలు వచ్చినప్పటి నుండి మా తల్లిగారిని ఒక ప్రార్థనవంతురాలిగా, దుఆలుచేయువారిగా, అందరితో కలిసి మెలసి ఉండేవారిగా, సంతోషంగా, ఉత్తమ గుణగణాలను ప్రదర్శించువారిగానే చూశాము. ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజ్‌లను చదివేవారు. నవాఫిల్ నమాజ్‌లను మరియు తహజ్జుద్ నమాజ్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. ఏదేని సమస్య ఎదురైనప్పుడు తమ గదిలోకి వెళ్ళి, నమాజ్‌లు చేసేవారు, ఎక్కువ సమయం సజ్దాలో ఉండేవారు. జీవిత సమర్పిత కాలంలో అప్పుడప్పుడు ఇబ్బందులుకూడ ఎదురైనాయి. అయినా కూడ ఎంతో సహనంగా, ఓర్పుతో, పూర్తి విశ్వాసంతో అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకొని ఉండేవారు. వాటి అన్నింటిని భరించారు. అల్లాహ్‌తాలానే యాచించేవారు. వారికి హజ్ చేయు భాగ్యము కూడ లభించినది. అల్లాహ్ తాలా వారి యొక్క ఈ కోరకను కూడ నెరవేర్చినాడు. వారు 11 సార్లు ఏతికాఫ్ కూర్చున్నారు. వారి కుమార్తేలు ఇలా తెలిపారు. వారిని చివరిసారిగా చూడడానికి వచ్చేవారు ప్రత్యేకించి మహిళలు వారి యొక్క ఆప్యాయతను, ఉత్తమ సుగుణాలను, కలవిడి గుణాలను గూర్చి ప్రస్తావించారు. ధార్మిక పుస్తకాలను ప్రత్యేకించి చదివేవారు. ప్రత్యేకించి జీవిత చరిత్రకు చెందిన పుస్తకాలను ఆసక్తితో చదివేవారు. జుమా రోజున ప్రత్యేక ఏర్పాట్లతో ప్రార్థనలకు వచ్చేవారు. మస్జిద్‌కు ముందుగానే వెళ్ళి నవాఫిల్ నమాజ్‌లను చదివేవారు.

వారి మరొక కుమారుడు సలీమొద్దీన్ గారు మురబ్బి సిల్‌సిలా, ప్రస్తుతం రబ్వాలో నాజిర్‌ఉమూరే ఆమాగా సేవలందిస్తున్నారు. ఇలా తెలిపారు. మా తల్లిగారు ఒక జీవిత సమర్పితుడి భార్య. నేను ముందుగా తెల్పినట్లుగా వారి నిఖాను జలాలొద్దీన్ శంష్ రజి గారు చదివించగా, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి దుఆ చేయించారు. వారి తండ్రిగారి ఈ అంశంను గూర్చి కూడ వారికి తెలిపారు. అనగా తాహిర సాహెబా గారి భర్త నిఖా మరొక చోట నిశ్చయమైనది. ఏర్పాట్లు అన్నియు పూర్తి అయినాయి. మౌలాన అబుల్ అతా జలందరి సాహెబ్ గారు మస్జిద్ నుస్రత్ రబ్వాలో వారి నిఖా చదివించేవారు. బంధువులందరు మస్జిద్‌కు చేరుకున్నారు. హజ్రత్ మౌలానా అబుల్ అతా జలందరి సాహెబ్ గారు ఇతరుల నిఖాను చదివించారు కాని వీరి నిఖాను చదివించలేదు. పైగా నీవు జీవిత సమర్పితుడివి. కావున నీ నిఖాను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి చదివిస్తారు లేదా హుజూర్ రజి గారి సమక్షంలో చదివించడం జరుగుతుంది అని తెలిపారు. మొత్తానికి ఇలా జరిగింది. అనగా కొన్ని రోజుల తరువాత వారి నిఖా ఎవరితోనైతే జరుగవలసి ఉండెనో ఆ యువతి తల్లిదండ్రులు వివాహాన్ని తిరస్కరించారు. ఆ తరువాత వారి నిఖా తాహిర సాహెబాతో జరిగింది. ఈ వివాహం చాలా శుభప్రదముగా నిలిచింది.

క్రమం తప్పకుండా చందాలను చెల్లించేవారు. కెనడాకు చెందిన సెక్రటరి మాల్ ఇలా తెలిపారు. నేను ఒక కల చూశాను. రిజిష్టర్ తెరిచి నేను చందాల లెక్కలను చూస్తున్నాను. ఆ సమయంలో ఈ తాహిర రషీదొద్దీన్ సాహెబా నా వద్దకు వచ్చి కూర్చుంటుంది. నేను ఇలా అన్నాను. ఒకవేళ మీరు ఇప్పటికిప్పుడు 5వేల డాలర్లను తహ్‌రీకే జదీద్‌లో చందాగా చెల్లించినచో మీ పేరు 5వేల ముజాహిదీల పేర్లలో పరిగణించ బడుతుంది. ఆమే ఆ కలలోనే చెల్లిస్తున్నట్లుగా చెబుతుంది. ఆ సమయంలో నిజానికి వారు పాకిస్తాన్‌లో ఉన్నారు. పాకిస్తాన్ నుండి రాగానే నేను వారికి ఆ కలను వినిపించాను. అందుకు ఆమే నాకు నమ్మకం ఉన్నది. ప్రస్తుతం అల్లాహ్ తాలా వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించాడు. కావున ఆమే అలాగే చెల్లిస్తుంది అని చెప్పారు. ఎప్పుడైతే వారికి ఈ కలను నిజంగా వినిపించడం జరిగిందో వారు వెంటనే 5వేల డాలర్లను చందాగా చెల్లించారు.

అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, మన్నించుగాకా!, వారి పిల్లలకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

మతం విషయంలో ఎలాంటి బలవంతం లేదని పవిత్ర ఖుర్‌ఆన్ పదే పదే తెల్పుచున్నది. అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజలు చేసిన యుద్ధాలు ఇస్లాం ధర్మమును బలవంతంగా వ్యాపింపజేయడం కోసం కాదని, అవి కేవలం శిక్షించడం కోసం చేసినవని ఎంతో స్పష్టముగా తెలుస్తున్నది. అనగా ఎవరైతే ముసల్మానుల అంతం చేయాలని చూశారో, ఎవరైతే వారిని తమ ప్రాంతాల నుండి వెళ్ళగొట్టాలని చూశారో, ఎవరైతే వారిపై దౌర్జన్యం చేశారో వారిని శిక్షించడం కోసం ఆ యుద్ధాలు చేయబడ్డాయి. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. ఉజిన లిల్లజీన యుఖాతిలూన బి అన్నహుం జులిమూ వ ఇన్నల్లాహా అలా నస్రిహిం లఖదీర్ (హజ్: 40) అనగా ముసల్మానులతో అవిశ్వాసులు యుద్ధం చేస్తున్నందున వారు పీడుతులైనారు. అందుకే వారికి ప్రతియుద్ధం చేయమని అనుమతి నివ్వడం జరిగింది. వారికి సహాయ సహకారాలను అందించుటకు దేవుడు స్వరశక్తిమంతుడు. కవున వారు చేసిన యుద్ధాలు ప్రతిదాడులు మాత్రమే. అనగా ఇస్లాంను నామరూపలు లేకుండా చేయాలని ఎవరైతే ముందుకు వచ్చారో లేదా తమ తమ ప్రాంతాలలో ఇస్లాం వ్యాపించకుండా క్రూరత్వంతో అడ్డుకున్నారో వారి నుండి తమను తాము రక్షించుకోవడం కోసం లేదా స్వాభిమానంగా మరియు తాము ఉంటున్న ప్రాంతములో స్వేచ్ఛను కల్పించుకోవడం కోసం యుద్ధాలు చేశారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి పవిత్ర ఖలీఫాలు కూడ ఈ మూడు షరతులతో కాకుండా మరే అంశం కోసం యుద్ధాలు చేయలేదు. ఒక విధముగా చెప్పదలచినచో అన్యజాతుల చేతిలో ముసల్మానులు భరించినంత దౌర్జన్యాన్ని మరే జాతి కూడ భరించలేదు. అలాంటప్పుడు ఈసా మసీహ్ మరియు మహ్దీలు వచ్చి రాగానే కనీసం దైవ గ్రంథాలు పొందిన ప్రజల నుండి జిజియా కూడ స్వీకరించకుండా ప్రజలను హతమార్చు కార్యక్రమమును ఎలా ప్రారంభించెదరు?. అదే విధముగా హత్తా యుఉతుల్ జిజియతు అన్ య్యదివ్వహుం సాఘిరీన్ (తౌబహ్: 29)అను సూక్తిని ఏ విధముగా రద్దు చేయుదురు. వచ్చిరాగానే ఖుర్‌ఆన్ సూక్తులను రద్దుచేయు వీరు ఏ విధముగా ఇస్లాం ధర్మ సహాయకులుగా పిలువబడుతారు. నిజానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ ఈ సూక్తులు రద్దు చేయబడలేదు. ఈ స్థాయి మేరకు పోరాటం నిర్వహించిన కూడ ఖత్మేనబువ్వత్‌కు ఎలాంటి హాని జరుగదా?. నేటికి 1300ల సంవత్సరాలు గడిచిపోయాయి. ఒకవైపు ఇస్లాం 73 వర్గాలలో అంతర్గతముగా చీలిపోయింది. కావున స్వచ్ఛమైన మసీహ్ ఆధారాలను చూపు ప్రజల హృదయాలను గెలుచుకోవాలి గాని ఖడ్గాలతో కాదు. ఖచ్చితమైన, సత్యమైన సాక్ష్యాలతో క్రైస్తవ సిద్ధాంతాలను రూపు మాపాలి గాని బంగారం, వెండి, రాగి, కర్రలతో చేయబడిన సిలువలను ముక్కలు చేస్తూ తరుగుతూ కాదు. ఒకవేళ మీరు దౌర్జన్యం చేసినచో మీరు చేయునట్టి దౌర్జన్యమే మీ వద్ద ఎలాంటి సత్య నిదర్శనం లేదని చెప్పడానికి ఒక పెద్ద సాక్ష్యం అవుతుంది. అజ్ఞానులు, దుష్ట స్వభావులు మాత్రమే ఆధారాలు లేని సమయంలో ఖడ్గము లేదా తుపాకిని చేత పట్టుకొనుటకు ప్రయత్నిస్తారు. ఇతర మార్గల ద్వారా గాకుండా కేవలం ఖడ్గసహాయంతో వ్యాపించునట్టి ధర్మము అసలైన దైవ ధర్మము కాదని నేను పదే పదే తెల్పుచున్నాను. ఒకంటవేళ మీరు ఇలాంటి జిహాద్‌ను వీడకుండా, కేవలం కోపతాపాలకు గురై సత్య ప్రియులను దజ్జాల్, ముల్‌హిద్ అని నామకరణం చేస్తున్నచో మేము ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్, లా అబుదూ మా తఅబుదూన్ (కాఫిరూన్:2-3) అనే రెండు పదాలతో మా ప్రసంగాన్ని ముగిస్తాము. అంతర్గత కలహాలు, విభేదాలు గల ఈ కాలంలో మీ నామ మాత్రపు మసీహ్ మరియు మహ్దీ ఎవరెవరిని ఖడ్గముతలో సంహరించును. సున్నీల దృష్టిలో షియ్యాలు ఖడ్గముతో సంహరించుటకు అర్హులు కారా? షియ్యా ల దృష్టిలో సున్నీలు ఖడ్గముతో సంహరించుటకు, వినాశం చేయుటకు అర్హులు కారా? ఇలా మీ వర్గీయులే మీ సిద్ధాంతాల ప్రకారం శిక్షించుటకు అర్హులైనచో మీరు ఎవరెవరితో జిహాద్ చేయుదురు?. కాని దేవునికి ఖడ్గము అవసరం లేదనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకోండి. అతడు తన ధర్మాన్ని ఆకాశ సంకేతాల ద్వారా భూమండలంపై వ్యాపింపజేయును. అతనినెవరు అడ్డుకోలేరు. గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఇకపై ఈసా ఎన్నడు అవతరించడు. ఎందుకనగా అతడు ఫలమ్మ తవఫ్ఫైతని అని ప్రళయ దినమున స్వీకరించు ఈ సూక్తిలోనే తాను ఎంతో స్పష్టముగా మరల ఈ ప్రపంచానికి రానని అంగీకరించినట్లు తెలుస్తున్నది. అందుకే క్రైస్తవులు ఎలా మార్గభ్రష్టులైనారో తనకు తెలియదని ప్రళయ దినమున సమాధానమిచ్చును. ఒకవేళ వారు మరల ప్రపంచానికి వచ్చినచో క్రైస్తవులు ఎలా మార్గ భ్రష్టులైనారో నాకు తెలియదని ఎందుకు సమాధానం ఇచ్చెదరు?.కావున తాను మరల ఈ ప్రపంచానికి వెళ్ళలేదని వారు ఎంతో స్పష్టముగా ఈ సూక్తి ద్వారా సమాధానమిచ్చిరి. ఒకవేళ వారు ప్రళయ దినము కంటే ముందే మరల ఈ ప్రపంచానికి వచ్చినచో, వారు 40 సంవత్సరాలు జీవించి యున్నచో క్రైస్తవుల గురించి నాకు ఏమి తెలియదని వారా అబద్ధం పలుకుదురు అన్నమాట!. …… ఎందుకు అబద్ధం పలుకుదురు?…….. శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి గలదు అనునదే సత్యం.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**(గత సంచిక తరువాత చదువుము)**

హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి.

"రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచువలి లాహౌర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు ఇతర ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబంధనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హజ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి."

(సీరతుల్ మహ్ది, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196)

ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామాఆరుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హజ్రత్ ఖాతమున్నబియ్యాన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.:-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్థనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్ఫూర్తిగా హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును."

(చష్మా-ఎ-మాఆరుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం॥ లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్ధాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగీకరించ కూడదని తెల్పిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటనను వినుము.:-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ ఫాద్రీలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరకి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "

(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 15)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదలికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ అంశంలో నేను ముందుగా హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

"నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్‌ఖుహు ఖుర్‌ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్‌ఖుహు హుబ్బు ముహమ్మదిన్ వ ఇత్తిబాయిహి అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను"

(సీరతుల్ మహ్ది, ఉల్లేఖన సంఖ్య 975)

అనగా ఏ విధముగానైతే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సులక్షణాలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా యుండెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సులక్షణాలు కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు మరియు అనుసరణకు, సంపూర్ణ విధేయతకు అనుకూలముగా యున్నవి.

ఒక వాజ్యము విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని రోజులు గుర్దాస్‌పూర్‌లో బస చేసిరి. వేసవి కాలం అయినందున రాత్రి వేళలో కూడ వేడి ప్రభావం అధికముగా యుండెను. హుజూర్ (అ) గారు రాత్రి వేళలో విశ్రాంతితో నిద్రించుటకు అనుచరులు హుజూర్ (అ) గారి కోసం భవనంపై మంచమును వేసి యుంచిరి. కాని ఆ భవనమునకు చుట్టు రక్షణ గోడలు లేనందున హుజూర్ గారు అచట నిద్రించుటకు సముఖత చూపలేదు. పైగా రక్షణ గోడలు లేని భవనంపై నిద్రించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు మీకు తెలియదా? అని తమ అనుచరులను కూడ మందలించి, ఆ రాత్రి క్రింది గదిలోనే నిద్రించిరి.

(సీరతే తయ్యబా, పుట 109)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు తమ గదిలో నిద్రించుచుండిరి. ఆ రోజే ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు కూడ

వారి (అ)తో అదే గదిలో నిద్రించుచుండిరి. రాత్రి వేళలో ఎవరో ఒకరు వచ్చి హుజూర్ (అ) గారి కోసం తలుపు తట్టగా, అచట నిద్రించుచున్న అతిథులలో ఒకరు మేల్కొని తలుపులు తెరుచుటకు లేచుచుండెను. వారిని చూసి హుజూర్ (అ) గారు " ఆగండి. మీరు అతిథులు, అతిథులను గౌరవించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉపదేశించిరి," అని తెలుపుచూ వారే స్వయముగా వెళ్ళి తలుపులు తెరిచిరి.

(సీరతే తయ్యబా, పుట 110)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను ఆదర్శముగా తీసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితమును గడిపిరి. అంతేగాకా తమ అనుచర వర్గమును కూడ వారి (స) అడుగుజాడలోనే నడువలెనని ఆదేశించిరి. ప్రత్యేకించి పురుషుల నుద్దేశించి వారు (అ) ఇలా హితోపదేశం చేసిరి.

"పురుషులు తమ స్త్రీలకు గృహ పనులలో సహాయమును అందించవలెను. ఇది కూడ ఒక సత్కార్యమె. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ స్త్రీలకు ఇంటి పనులలో సహాయము అందించేవారు. " ( సీరతుల్ మహ్ది, సంపుటి5, పుట318)

వారి అనుచరులలో ఒకరు మిర్జా దీన్ ముహమ్మద్ గారు ఇలా తెల్పిరి: హుజూర్ (అ) గారు నన్ను ఫజర్ నమాజ్ కోసం మేల్కొల్పుటకై తమ చేతి వ్రేళ్లను నీటిలో ముంచి ఆ నీటి బిందువులను నా ముఖంపై చల్లేవారు. ఒకరోజు నేను హుజూర్ మీరు నన్ను పిలిచినచో నేను మేల్కొంటాను కదా? అని విన్నవించగా,

" మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధానాన్నే అనుసరించేవారు"

అని ఆ సత్య దాసుడు సమాధానం ఇచ్చిరి.

(సీరతుల్ మహ్ది సంపుటి3, పుట 20)

శ్రోతలారా! ఈ సంఘటనలన్నియు ప్రజల మధ్యనే జరిగినవి కాని, మానవుని అసలైన రూపం అతని ఏకంత సమయంలో బహిర్గత మవుతుందని కొందరు భావిస్తుంటారు. ఏకంతములో ఎలాంటి నాటకములు ప్రదర్శించలేరు, ఈ వాస్తవాన్ని తెల్పుచూ హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు హజ్రత్ ముహమ్మద్ (స) తో ఉన్న ప్రేమ కేవలం వ్రాత పూర్వకమైనది, ప్రదర్శించుట వరకే పరమితమైన ప్రేమ కాదు, వారి (అ) సంభాషణలు, ఆచరణ, కదళికలు, నిశ్చల స్థితిలోను ఆ ప్రేమ సజీవమైనదిగా, బలమైనదిగా, మనకు దర్శనమిచ్చును. ఒకసారి వారు ఏకంతములో ఉన్న సమయంలో హజ్రత్ ముహమ్మద్ (స) ఆస్థానంలో హస్సాన్ బిన్ సాబిత్ (ర) గారి పద్య పంక్తిని పదే పదే పఠిస్తుండిరి. అంతేగాక వెను వెంటనే వారి కన్నులలో నుండి కన్నీరు దారలు కారుచుండెను,"

(తారీకే అహ్మదియ్యత్ సంపుటి2, పుట 577-578)

ప్రియ శ్రోతలారా! ఇచట ఒక నిమిషం నిలబడి ఆలోచించండి. ఒకరి మిత్రుడు లేదా బంధువు మరణించినచో ఆ బాధను సమయం అనే ఔషదం నెమ్మది నెమ్మదిగా మాయం చేస్తుంది. కాని ఈ అభిమానిని ఒక్కసారి చూడండి, తమ ప్రియుడు పరమపదించి 1300సం॥ లైనను, వారి మరణపు స్మరణ గుర్తుకు రాగానే ఆ ఉద్వేకములో ఒక తూఫాన్ అల వచ్చినట్లు వారిలో ఉద్వేగం నిండుతుంది. అంతేగాక ఒక అనుచరుడు 1400సం॥ పూర్వం వ్రాసిన ఒక పంక్తిని నేటికి పఠించుచూ ఈ పంక్తి నా నోటి నుండి వచ్చినచో ఎంత బాగుండునో! అని ఆవెధనతో రోదించడం జరుగుతుంది. వాస్తవము ఏమనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం కోసం మరణించుటకు కూడ వెనుకడాని తత్వం వారిది.

ప్రేమాభిమానపు అర్ధమును పదాలలోకి తీసుకరాలేము, వర్ణించలేము. ఇది ఎంత సున్నితమైన అంశమనగా, దానిని అర్ధం చేయించలేము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి.

నా ఈ విరహ వేదనను, విరహ వేదనను అనుభవించు వారె అర్థం చేసుకొందురు. నా ప్రపంచమును వారు తెలుసుకొందురు. ప్రేమను ఎవరు అంచన వేయలేరు.

హుజూర్ (అ)గారికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పై గల అభిమానమును, ప్రేమను ఎవరు అంచన వెయలేరు, హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ సాభ్ కపుర్తల గారి ప్రత్యక్ష సాక్షమేమనగా, ఒకసారి అనుకోకుండా హుజూర్ (అ) గారికి విపరితమైన తలనొప్పి వచ్చెను ఫలితముగా వారి చేతులు, కాళ్ళు మంచువలే చల్లగా మారిపోయెను, నేను తలపై చేయి వేసీ చూడగా వారి నరాలు బలహీనతగా కనిపించెను, అప్పుడు హుజూర్ గారు ఈ విధముగా తెల్పిరి. ఇస్లాం పై చేయబడిన ఆరోపణలలో నీకు గుర్తున్నా ఏదైన ఆరోపణను తెలుపుము. ఆ ఆరోపణనకు సమాధానం వ్రాసినచో నాలో ఉచ్చహం పెరుగును, ఆ ఉత్సాహం వలన నా శారీరం సాధారణ స్థాయికి చేరుకొనునని వారు (అ) తెల్పిరి. అందుకు నేను హుజూర్ నాకు ఈ సమయంలో ఏ ఆరోపణ కూడ గుర్తుకు రావటం లేదని సమాధానం ఇచ్చాను. ఆ తదుపరి వారి (అ) ఒకవేళ నీకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పొగుడ్తూ వ్రాసిన పద్యాలలో ఏదైన పద్యము గుర్తున్నచో చదివి వినిపించమని అడిగిరి. అందుకు నేను బరాహీనే అహ్మదియ్యలో గల " ఏ ఖుదా, ఏ చారయే ఆజర్మా" పద్యమును మదుర స్వరంతో చదివి వినిపించగా, వారు (అ) పడుకొని ఆ పద్యమును ఆలకించ సాగిరి. కొంత సమయంలోనే వారి (అ) శరీరంలో ఉష్ణోగ్రత హెచ్చించడం ప్రారంభమయ్యెను. ఇంతలోనే నాకు ఒక ఆరోపణ గుర్తుకొచ్చినది. నేను ఆ ఆరోపణను వినిపించగానే హుజూర్ (అ) ఉద్రేకముతో లేచి కూర్చొనిరి. ఉపన్యాస రూపంలో వారు (అ) ఆ ఆరోపణలను ఖండిస్తూ సమాధానం నిచ్చిరి. ఆ ఉపన్యాసం వినుటకు అనేకులు వారి వద్దకు చేరిరి. ఇలా హుజూర్ (అ) గారి తల నొప్పి మాయమయేను.

(అస్ హాబే అహ్మద్, సంపుటి 4, పుట 95-96)

అదే విధముగా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇట్లు తెల్పిరి:

" ఒకసారి మోహర్రము మాసములో హుజూర్ (అ) గారు తమ తోటలో మంచంపై విశ్రాంతి తీసుకొనుచూ, మా సోదరి ముబారకా బేగం, మా సోదరుడు కీ॥శే॥ ముబారక్ అహ్మద్ వారివురు మా అందరిలో చిన్నవారైనందున మోహర్రము కథను వినిపించెదను రండి అని, హుజూర్ (అ) గారు వారిద్దరిని తమ వద్దకు పిలుచుకొనిరి. వారు సమీపంనకు చేరగానే హుజూర్ (అ) గారు ఎంతో విషాధకరముగా హజ్రత్ ఇమాం హుస్సేన్ (ర) గారి అమరత్వపు గాథను వినిపించిరి. వారు (అ) ఆ గాథను వినిపిస్తూ, కన్నీరు మున్నీరైనారు. ఆ విషాధ కథనాన్ని వినిపించిన తరువాత హుజూర్ (అ) ఎంతో బాధతో

"ఆ దుష్ట యజీద్లు మన మహా ప్రవక్త (స) మనువడిపై ఈ విధముగా దౌర్జన్యము చేసిరి. కాని అల్లాహ్ తాలా ఆ దుర్మార్గులను అతి తొందరలో శిక్షించును"

అని శపించిరి. ఆ సమయంలో వారు చాలా ఆవేదనకు లోనైనారు. తమ ప్రియతమ నాయకుడి సహృదయుడి వీరమరణ గాథ వారి(అ) మదిలో అశాంతిని నెలకొల్పెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గల అభిమానం వలనే వారి (అ)కి ఇంతగా బాధ కల్గినది.

(జల్సా సాలానా ఉపన్యాసము రబ్వా 1960, హజ్రత్ సయ్యదా నవాబ్ ముబారకా బేగం)

మరోచోట వారు (అ) ఇలా తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి.

హజ్రత్ ముహమ్మద్ (స) సౌందర్యముపై, నా హృదయము, ఆత్మ అర్పితము. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబీకుల పాదాల దూళిపై కూడ అర్పితుడనైనాను.

వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలన్నియు, అవి పద్యా భాగంలో గాని, గద్య భాగంలో గాని, ఉర్దూ, ఫార్సి మరియు అరబీ మొ॥ భాషలలో గాని, వాటిలో కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై గల ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు, త్యాగ స్ఫూర్తి, అంకిత భావాలతో మాత్రమే నిండియున్నాయి. వాటిలో నుండి రెండు ఉపదేశాలను మీ ముందు చదివి వినిపించెదను.

హుజూర్(అ) ఇలా తెల్పిరి: "అతి శ్రేష్టమైన తేజస్సు మానవుడికి ఇవ్వబడినది, అనగా సంపూర్ణ మానవుడికి. ఆ తేజస్సు దేవదూతలలో లేదు, నక్షత్రాలలో లేదు, చంద్రునిలో లేదు, సూర్యునిలో లేదు, భూ మండలంపై గల నదులలో లేదు, సముద్రాలలో లేదు, ముత్యాలలో లేదు, పగడాలలో లేదు, వజ్ర వైఢుర్యాలలో లేదు, మొత్తానికి ఆ తేజస్సు భూమ్యాకాశాలలో గల ఏ వస్తువులలోను లేదు. కేవలం మానవునిలోనే గలదు. అనగా, సంపూర్ణ మానవునిలో. సంపూర్ణత యొక్క ఆరంభము, అంతము, ఉన్నత స్థాయి, శ్రేష్టమైన స్థాయి గల వారు కేవలం మన ప్రియతమ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, జీవన కారకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. " (ఆయినా కమాలాతే ఇస్లాం)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 30 MAY - 2024 Issue No 22

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

"హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తల నాయకుడిగా, (ఖాతముమ్నబియీన్‌గా) విశ్వసించనంత వరకు, మనో వాంచనల నుండి దూరము ఉండనంత వరకు, తమ సంభాషణల, ఆచరణల ద్వారా హుజూర్ (స) ఖాతముమ్నబియ్యీన్‌గా నిరూపించనంత వరకు మీరు స్వచ్ఛమైన ముస్లింలు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించు వారు కాజాలరని నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. ......... హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాశ్వత ప్రవక్తుత్వమును ప్రపంచములో స్థిరపర్చుటకు, అసత్య ప్రవక్తుత్వములను అంతమొందించుటకు అల్లాహ్ తాలా నా హృదయములో ఈ ఉద్రేకమును రేపెను. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వమును, గౌరవమును మరల స్థిరపర్చుట కోసమే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను సృష్టించెను.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 64)

మరల మన ప్రవక్త (స) ను పొగుడుచూ తమ అరబీ పద్యములో ఈ విధముగా వ్రాసిరి.

"ఓ నా ప్రవక్తా! నీవు ప్రేమా మార్గం ద్వారా నా హృదయములో, నా మేథస్సులో, నా ఆత్మలో ప్రవేశించావు. ఓ నా ప్రవక్త! నా ఆత్మ ఏనాడో నీ అధీనములోనికి చేరినది. కావున నా శరీరము నీ వద్ద విహరించుటకు తపన పడుచున్నది. నాకు విహరించు భాగ్యము లభించినచో ఎంత బాగుండునో!.

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా ! నేను తప్పక మరణించెదను, కాని నా హృదయములో గల నీ ప్రేమకు ఎన్నడు మరణం లేదు. నా సమాధి నుండి కూడ నీ ప్రేమాభిమానాల సంభాషణలే వినిపిస్తుంటాయి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) హృదయములో ప్రవక్త (స) గారి కోసం తమను తాము అర్పితం చేసుకోవాలనే తపన ఉండేది. దానిని వారు (అ) ఈ విధముగా వివరించిరిః–

" నా ప్రాణము, నా దేహం అన్ని ముహమ్మద్ (స) మార్గంలో అర్పించడమైనవి. ఇదే నా హృదయాకాంక్ష. నా ఆకాంక్ష నెరవేరినచో ఎంత భాగుండెనో!."

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా! ఒకవేళ, మీ వీధిలో మీ అభిమానుల తలలు నరికి వేయబడుచున్నచో, అందరికన్న ముందర నేనే మీ అభిమానినని అని ఎలుగెత్తి ప్రకటించెదను.

(అయినా కమాలాతే ఇస్లాం)

అంకిత స్వభావపు ఈ స్ఫూర్తి, కేవలం బాహ్యముగానే కాకుండా, వారి జీవితంలో అనుక్షణం, వారి నైజపు అణువణువు, వారి హృదయపు ప్రతీ కోణం ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమై పోయినది. వారి ధర్మ సేవలో తమ జీవితము నంతయు అర్పించిరి. ఇస్లాంను సజీవ పర్చుటకు, దాని వైభవమును ప్రపంచమునందు చాటుటకు వారు (అ) ఎంతో ఆవేదనతో ప్రార్థనలు చేసిరి. జీవితమంతయు ఇస్లాం వ్యతిరేకులతో రచనల ద్వారా ఆధ్యాత్మికముగా ధర్మ యుద్ధం చేసిరి. వారు (అ) ప్రతి చోట ఇస్లాం వ్యతిరేకులను ఓడించిరి. వారిని నిస్సహాయకులుగా, నిష్ప్రయోజకులుగా మిగిల్చిరి.

రూహానీ ఖజాయిన్ లాంటి అద్భుత రచనలను వారు తమ జ్ఞాపకముగా విడిచి వెళ్ళిరి. వారు (అ) చేసిన ఇస్లాం సేవలకు, త్యాగాలకు ఆ రచనలు నిలువెత్తు నిదర్శనాలు. అన్యులు కూడ వారి రచనలను ఎలుగెత్తి చాటిరి. అంతేగాకా వారిని ఇస్లాం యొక్క విజయవంతమైన సైన్యాధిపతిగా కూడ కీర్తించిరి.

వాస్తవానికి ఇస్లాం సేవలో విజయము సాధించుటకు, ఇస్లాం వైభవమును ప్రపంచములో చాటి చెప్పుటలో గల ముఖ్య కారణం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల స్వచ్ఛమైన అభిమానము. ఈ స్ఫూర్తి కోసమే వారు అనేక రకాల బాధలను ఎదుర్కొన్నారు. దుర్భాషణలను సహించారు. వారి(అ) పై అవిశ్వాసపు ముద్ర కూడ పడినది. అయినా కూడ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నామము చెరిగిపోకుండా, పూర్వం కన్నా అధిక వైభవముతో ప్రజ్వరిల్లునట్లు చేస్తూ, వారు తమ అంకిత భావమును చెరిగిపోకుండా కాపాడుకొనిరి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌఊద్(అ)కు గల అంకిత భావం ఈ క్రింద పేర్కొనబడిన వారి ప్రయత్నముల ద్వారా కూడ తెలుస్తుంది. వారు తమ మరణమునకు కొన్ని రోజుల ముందే "పైఘామే సులహ్" శాంతి సందేశపు నామముతో ఒక పుస్తకమును రచించిరి. ఆ రచనలలో హిందు ముస్లింల మధ్యగల సంఘర్షణ, విద్వేషమునకు మూల కారణం ధార్మిక విభేదాలని నిశ్చయించిరి. అంతేగాకా అన్ని ధర్మాల పండితులను, అవతారులను గౌరవించుటయే ఇస్లాం బోధనల సారంశమని కూడ వారు (అ) తెలియజేసిరి. ఫలితముగా వివిధ ధర్మాల వారి మధ్య సంధి కుదుర్చుటకు వారు (అ) తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి.

"ఒకవేళ హిందువులు, ఆర్యులు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని దైవ ప్రవక్తగా స్వీకరిస్తూ, ఇక ముందు వారిని వ్యతిరేకించకుండా, దుర్భాషలాడకుండా ఉండుటకు సిద్ధముగా ఉన్నచో అహ్మదీయులమైన మేము ఎల్లప్పుడు వేధాలను, ఉపనిషత్తులను, వారి పండితులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించు కొందుమని అందరి కన్న ముందు ఆ ఒప్పంద పత్రముపై సంతకము చేయుటకు నేను సిద్ధముగా ఉన్నాను. ఒకవేళ అలా ఆచరించని యెడల మేము మూడు లక్షల రూపాయలను జరిమానగా హిందువులకు చెల్లించెదమని తెల్పుచున్నాను. కావున హిందువులు స్వచ్ఛందముగా సంధిని కోరుచున్నచో వారు కూడ ఈ విధముగా ఒప్పంద పత్రముపై సంతకాలు చేసి ఇవ్వవలెను. ఆ ఒప్పంద పత్రములో వ్రాయబడు అంశం ఈ విధముగా ఉండవలెను. మేము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వమును అంగీకరించెదము, మరియు వారి(స)ని దేవుని సత్య ప్రవక్తగా విశ్వసించెదము. ఇకపై వారిని గౌరవముగా పిలుచుకొందుము. మీరు గౌరవించినట్లే గౌరవించెదము. ఒకవేళ ఒప్పందము ప్రకారం నడుచుకొనని యెడల మేము కూడ మూడు లక్షల రూపాయలను అహ్మదీయులకు జరిమానగా చెల్లించెదము.

(పైఘామే సులహ్, పుట 25)

ప్రియ శ్రోతలారా! ఇది ఎంతో అత్యంత వైభవోపేతమైన సంధి. ఈ సంధి నిబంధనలను అనుసరించినచో ధార్మిక అల్లరులు అంతమగును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం హృదయములో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానమే ఈ అరుదైన సంధికి ప్రేరేపించిన అంశం. ఈ స్వచ్ఛమైన సంధి మార్గమును ప్రపంచము ముందు ప్రవేశపెట్టినా కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను దూషించు వారిని హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఇలా హెచ్చరించిరి.

" దైవ భీతిని వీడి, మా గౌరవనీయులైన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల దుర్భాష లాడి, నిందలు వేసి, వారిని చెడుగా చిత్రీకరించిన వారితో మేము ఎలా సంధిని కుదుర్చుకో గలము?. మేము భూ సొరంగాలలో దాగిన పాములతో, పొదల చాటున దాగినతోడేళ్ళతో సంధిని కుదుర్చుకుంటాము గాని, మా పంచ ప్రాణాలకు, మా తల్లి దండ్రులకు సమానులైన మా ప్రవక్తపై అపవిత్ర దాడులు చేయువారితో మేము సంధిని కుదుర్చుకోలేమని నిశ్చయముగా తెలుపుచున్నాను. దేవుడు మా అందరికి ఇస్లాంలో మరణంను ఇచ్చును గాకా! మా విశ్వాసం వృధా అయ్యే ఏ కార్యమును మేము ఆచరించము.

(రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 459)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz